తీన్మార్
తెలుగు దినపత్రిక

# నిఘా ఒక సాకు...!

ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు.తమ మీద నిఘా కోసం చైనా పంపిన పెద్ద బెలూన్ను కూల్చివేసినట్లు అమెరికా ప్రకటించింది. ఈ ఉదంతాన్ని సాకుగా చూపుతూ నిరసనగా ఫిబ్రవరి ఆరున జరపాల్సిన చైనా సందర్శనను వాయిదా వేసుకున్నట్లు అమెరికా విదేశాంగ మంత్రి బ్లింకెన్ ప్రకటించాడు. ఈ సందర్భంగా అమెరికాలో పెద్ద డ్రామా నడిచింది. దాన్నొక పెద్ద ఉదంతంగా అమెరికా, ప్రపంచం ముందు ఉంచేందుకు నానా హడావుడి చేసి, ముందుగా ప్రచారదాడికి పాల్పడ్డారు. వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలం లోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. నిజానికి ఈ ఉదంతం అమెరికా–చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది.ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరు శాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగ కళ్ల బెలూన్లను, విమానాలను పంపి వాటిని, ఎగిరే పళ్లాలు, గ్రహాంతర వాసులుగా ప్రపంచాన్ని నమ్మించటమే కాదు, పలు సినిమాలు తీసి జనం మీదకు వదిలింది కూడా అమెరికన్లే అన్నది దాచేస్తే దాగదు. పిల్లలు ఆడుకొనే బంతిని కూడా గగన తలం నుంచి స్పష్టమైన ఫొటోలను తీయగల ఉపగ్రహాలను నేడు అనేక దేశాలు తిప్పుతున్నది తెలిసిందే. అరుణాచల్ ప్రదేశ్ లోని మన ప్రాంతంలో చైనా గ్రామాలను నిర్మిస్తున్నదంటూ అమెరికా పంపిన చిత్రాల సంగతి తెలిసిందే. ఆ గ్రామాలను తమ ప్రాంతంలోనే చైనా నిర్మించినప్పటికీ వక్రీకరించి మనలను ఎగదోసేందుకు అమెరికా చూసింది. దేశాల మధ్య పరస్పరం విశ్వాస లేమి, ఆధిపత్యం కోసం ఎత్తులకు పైఎత్తులు వేస్తున్న స్థితిలో బెలూన్లతో సహా రకరకాల నిఘా అన్నది బహిరంగ రహస్యం. రెండవ ప్రపంచ పోరు తరువాత అనేక దేశాల మీదకు అమెరికన్లు బెలూన్లు వదిలారు. వాతావరణం కోసం వదిలినవి కూడా వాటిలో కొన్ని ఉండవచ్చు.వాతావరణాన్ని విశ్లేషించేందుకు తాము పంపిన బెలూన్ గాలి తీవ్రత కారణంగా అదుపు తప్పి అమెరికా గగనతలం లోకి ప్రవేశించింది తప్ప కావాలని పంపిందో మరొకటో కాదని, దాన్ని కూల్చివేసి అమెరికా అతిగా స్పందించిందని చైనా విమర్శించింది. అది వాతావరణం కోసం కాదు తమ మీద నిఘా కోసమే పంపినందున కూల్చివేసినట్లు అమెరికా చెబుతోంది. ఏది నిజమో కాదో తరువాత ఎప్పుడో వెల్లడి అవుతుంది. నిజానికి ఈ ఉదంతం అమెరికా–చైనా మధ్య ఇప్పటికే ఉన్న వివాదాల పుస్తకంలో మరొక అధ్యాయానికి నాంది పలికింది.ఇతర దేశాలపై నిఘా అంకానికి తెరతీసింది, ప్రపంచానికి నేర్పింది అమెరికానే. నూటికి నూరు శాతం ఖ్యాతి దానికే దక్కాలి. దొంగ కళ్ల బెలూన్లను, దేన్ని ఎందుకోసం వదిలిందీ ఇదమిద్దంగా చెప్పలేము.ప్రపంచాన్ని తప్పుదారి పట్టించటంలో అమెరికాను మించింది లేదు. ఇరాక్‌లో లేని మారణాయుధాల గుట్టల గురించి ప్రచారం చేసి దాని మీద దాడికి దిగి అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను హతమార్చింది. తరువాత ఎలాంటి మారణాయుధాలు లేవని ప్రకటించింది. తానే సృష్టించిన తాలిబాన్లనే మతోన్మాదులు ఏకుమేకుగా మారటం, తమ మీదకే ఎదురు తిరిగిందీ మన కళ్ల ముందే జరిగింది. అంతకు ముందు ఆఫ్ఘనిస్తాన్ విముక్తి వీరులుగా చిత్రించిందీ, ఆయుధాలు ఇచ్చిందీ, తరువాత ఉగ్రవాదులని ప్రచారం చేసి అణచివేసే పేరుతో రెండు దశాబ్దాల పాటు అక్కడ తిష్టవేసి, చివరికి వారితోనే రాజీ చేసుకొని పారిపోయింది అమెరికా అన్నది తెలిసిందే. అందువలన అమెరికా నందంటే నంది పందంటే పంది అని నమ్మాల్సిన పని లేదు. ప్రతి దేశమూ తన జాగ్రత్తలను తాను తీసుకుంటున్నది.వాతావరణం గురించి పరిశోధించేందుకు పంపిన యు–2 అనే తమ విమానం టర్కీలో కనిపించకుండా పోయిందని పైలట్ మరణించినట్లు 1960లో అమెరికా అధ్యక్షుడు ఐసెన్ హోవర్ ప్రకటించాడు. అందరూ నిజమే అని నమ్మారు. కానీ కొద్ది రోజుల తరువాత సదరు విమాన పైలట్ ఫ్రాన్సిస్ గారీ పవర్స్ తమ వద్ద ప్రాణాలతో ఉన్నాడని నాటి సోవియట్ నేత కృశ్చేవ్ ప్రకటించి అమెరికా గాలితీశాడు. ఆ నిఘా విమానాన్ని ఆ ఏడాది మే ఒకటవ తేదీన సోవియట్ క్షిపణులు కూల్చి వేశాయి, పైలట్ బతికాడు. దాన్ని పంపింది నిజమే అని తరువాత ఐసెన్ హోవర్ అంగీకరించినా కనీసం విచారం కూడా ప్రకటించలేదు. తరువాత రెండు దేశాల మధ్య విబేధాలు మరింత ముదిరాయి. ఇక్కడ ఒక ఆసక్తికర అంశం గురించి చూడాలి. అనేక రంగాల్లో ముందున్న అమెరికా తన దగ్గర ఎంత ప్రమాదకర అస్త్రం ఉందో ప్రపంచాన్ని బెదిరించేందుకు అవసరం లేకున్నా జపాన్‌పై అణుబాంబు వేసింది. దాన్ని సమర్ధించుకొనేందుకు తమ పెరల్ హార్బర్ మీద దాడి జరిపిందనే కట్టుకథను ప్రచారం చేసింది. నిజానికి ఆ బాంబును చూపి సోవియట్ మీద పైచేయి తమదే అని ప్రదర్శించుకొనే ఎత్తుగడ కూడా ఉంది.2001లో దక్షిణ చైనా సముద్రం మీద నిఘా కోసం వచ్చిన అమెరికా విమానాన్ని చైనా విమానాలు వెంటాడి, తమ స్థావరంలో దిగేట్లు చేశాయి. చైనా సత్తాను తక్కువ అంచనా వేసిన ఆ విమాన సిబ్బంది, దాన్ని నడిపించిన విభాగానికి ఆ ఉదంతం పెద్ద ఎదురుదెబ్బ. మనం చైనా గుట్టు తెలుసుకోవటం సంగతి అటుంచి విమానాన్ని దారి మళ్లించకుండా, పేల్చివేయకుండా వారి స్థావరానికి పంపి తమ ఆధునిక నిఘా సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనాకు సమర్పించుకున్నామని అమెరికన్లు లోలోపల కుమిలిపోయారు.ఏ దేశ గగన తలంలోనైనా అనుమతి లేకుండా ఇతర దేశాల విమానాలు ఎగరటం, అవీ నిఘా తరహా విమానాలైతే సదరు దేశాలపై దాడితో సమానమే. అయితే కంటికి కనిపించని వస్తువును కూడా పసిగట్టగల పరిజ్ఞానం అమెరికా వద్ద ఉందన్న సంగతి తెలిసి కూడా మూడు బస్సులంత పరిమాణం గల బెలూన్ను...అనుమతి లేకుండా అమెరికా గగనతలం మీద నిఘా కోసం చైనా పంపిందని ఎవరైనా అంటే చేసేదేమీ లేదు.

# సిఐటియు ఆధ్వర్యంలో 18వ రోజు అంగన్వాడి నిరవధిక సమ్మె

**– 4వ రోజుకు చేరుకున్న ఆశ వర్కర్ల నిరవధిక సమ్మె**

**– యాచారం మండల కేంద్రంలో యాచారం గ్రామం పంచాయతీ కార్యాలయం ముందు ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా నిరసనలు**





యాచారం, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): అంగన్వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేసి కనీస వేతనం 26 వేల ఇవ్వాలని, ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య డిమాండ్ చేశారు. సిఐటియు ఎఐటియుసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త సమ్మె అంగన్వాడి సమ్మె సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 ఆగస్టు 13న హైదరాబాదులో కార్మిక సంఘాలు సమావేశమై అంగన్వాడి ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కోసం నిరవధిక సమ్మెలోకి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నాయి. ఈ ఒత్తిడి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం ఐసిడిఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ 2023 ఆగస్టు 18న హైదరాబాదులో అన్ని సంఘాలతో జాయింట్ కమిటీ ఏర్పాటు చేశారు. ఆ సమావేశంలో డిమాండ్లపై చర్చించి కొన్నిటిపైన నిర్దిష్టమైన హామీలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. గతం కంటే వేతనాలు పెంచుతామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్, టీచర్లకు 2లక్షలు హెల్పర్లకు 1లక్ష, ఆసరా పెన్షన్ ఇస్తామని, 2లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. మినీ సెంటర్స్ అన్నిటిని మెయిన్ సెంటర్ గా మారుస్తామని అంగన్వాడి ఉద్యోగులు ఎవరైనా చనిపోతే వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఆన్లైన్ యాప్ ఒకటే ఉంచుతామని మిగతా వాటిని రద్దు చేస్తామన్నారు. అంగన్వాడి ఉద్యోగులకు సంక్షేమ పథకాలు వర్తించే విధంగా సర్కులర్ జారీ చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అంగన్వాడిలో పని చేసే వారు మరణిస్తే 20వేలు మట్టి ఖర్చు ఇస్తామని ప్రతినెల 14వ తేదీన వేతనాలు చెల్లిస్తామన్నారు. ఇతర సమస్యలు పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ఈ అంశాలన్నిటిని ఇప్పటివరకు ఆర్థిక మంత్రి హరీష్ రావు తో చర్చించి వచ్చామని కచ్చితంగా ఇవన్నీ అమలు చేస్తామని 10రోజుల్లో వేతనం పెంచుతూ ప్రకటన కూడా వస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. దీంతో సిఐటియు ఏఐటీయూసీ సంఘాలు సమ్మె ఆలోచన విరమించుకోవాలని మంత్రి కోరిక మేరకు సమ్మె తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగింది. ఇచ్చిన హామీలకు భిన్నంగా అతి తక్కువ రిటైర్మెంట్ బెనిఫిట్స్ ప్రకటించడంతో పాటు వేతనాల పెంపు ఇతర సమస్యల పైన ప్రకటన రానందున కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 2023 ఆగస్టు 28న ప్రభుత్వానికి సమ్మె నోటీసు అందజేసి చట్టపరంగా ఈ సమ్మెను కొనసాగిస్తున్నామని వారు తెలిపారు. అదేవిధంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ.18000/- పెంచి ఫిక్స్ వేతనం నిర్వహించాలని, టిబి స్పూటమ్ డబ్బాలను ఆశాలతో మోపిచకూడదని, టిబి లెప్రసీ కంటి వెలుగు తదితర పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, తగ్గించాలని విడుదల చేయాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. 2021 జులై నుంచి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియార్స్ వెంటనే చెల్లించాలని, కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయిలు వెంటనే విడుదల చేయాలని, 32 రకాల రిజిస్టర్ ప్రభుత్వం ప్రింట్ చేసి సప్లై చేయాలని, ప్రసూతి సెలవుల పైన సర్కులర్ వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం వెంటనే స్పందించి వీరి న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్.చందు నాయక్, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, నాయకులు యాదమ్మ, అండాలు, ప్రేమలత, విజయలక్ష్మి, పద్మ, చాంద్ సుల్తానా, విమల, రమణ, సుజాత, ఆశ వర్కర్లు స్వరూప, శోభారాణి, పద్మ, లలిత, స్వాతి, నాగమణి, లక్ష్మమ్మ, గరిష, జంగమ్మ, మమత, ముక్తాబాయి, బాలమ్మ, సువర్ణ, నరసమ్మ, సుశీల, పద్మ, బుజ్జి, సువర్ణ, యాదమ్మ, గౌస్య, అలివేలు, రమాదేవి, మంజుల, సరూప, లలిత, గోవిందమ్మ, బేగం, ప్రమీల, వైదేవి, బాలమని, శోభారాణి, గిరిజ, సువర్ణ, రాణి, యాదమ్మ, సైదమ్మ, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరుతున్న పేదల సొంతింటి కల

**– వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం కేసీఆర్ దే**
**– డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీకి సర్వం సిద్ధం**
**– డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు ఎంపిక**
**– చివరి పేదవాడికి ఇల్లు అందించడమే కెసిఆర్ ఆశయం**
**– మంత్రి హరీష్ రావు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభిస్తారు**
**– దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి**







దేవరకద్ర ప్రతినిధి, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): నెరవేరుతున్న పేదల సొంతింటి కల, దేశంలో ఎక్కడా లేని విధంగా ఒక్క తెలంగాణలోనే ప్రభుత్వం సకల సౌకర్యాలతో డబుల్ బెడ్ రూం ఇళ్లను నిర్మిస్తోందని దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, మదనాపురం మండల కేంద్రంలో నిర్మించిన 136 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మదనాపురం మండలం కేంద్రానికి చెందిన లబ్ధిదారులను డిప్ పద్ధతి ద్వారా ఎంపిక చేసే కార్యక్రమంలో దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మండల కేంద్రంలో అక్టోబర్ 4 న మంత్రి హరీష్ రావు చేతుల మీదగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రారంభోత్సవం సందర్భంగా మంత్రి పర్యటన ఏర్పాట్లు ను దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయమే కేసీఆర్ దే, ప్రజలందరూ మరోసారి దీవించాలని కోరారు. పేద ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలనే ఉద్దేశంతో వారికి ఉచితంగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించి చివరి పేదవాడికి కూడా ఇల్లు అందించడమే కెసిఆర్ ప్రభుత్వ ఆశయమని ఎమ్మెల్యే ఆల పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ పద్మావతమ్మ వెంకట్ నారాయణ, జెడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రావణ్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు యాదగిరి, రైతుబంధు జిల్లా సభ్యులు రవీందర్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు వడ్డె రాములు, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, పార్టీ పట్టణ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు టి సి నాగన్న యాదవ్, వాసిరెడ్డి, కోట్ల తిరుపతయ్య వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు మరియు ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.


# ఓటును అమ్ముకోకు బానిసగా మారబోకు

**– ఓటు హక్కు పై విస్తృత ప్రచారం**
**– బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్**



పరకాల, సెప్టెంబర్ 28 (తీన్మార్ న్యూస్): పరకాల పట్టణంలో ఓటును అమ్ముకోకు బానిసగా మారబోకు కరపత్రంతో విస్తృత ప్రచారం బహుజన సంక్షేమ సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు మొగ్గం సుమన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల పట్టణంలోని ప్రజలతో సుమన్ మాట్లాడుతూ ఓటు అనేది రాజ్యాంగం ఇచ్చిన హక్కు అని అన్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 326 ఓటు హక్కు గూర్చి తెలియజేస్తుందని ఈ రోజున సబ్బండ వర్గాలు సమానత్వంతో జీవిస్తున్నాయంటే ఓటు ద్వారానే అనే విషయాన్ని మర్చిపోవద్దని అన్నారు. మద్యం బాటిళ్లకు కరెన్సీ నోట్లకు బిర్యానీ పొట్లాలకు ఓటును అమ్ముకోవద్దని, ఒక నికార్సైన వ్యక్తిని సమాజ శ్రేయస్సుకై పాటుపడే ఆలోచన గల వ్యక్తిని ఎన్నుకోవడం మన అందరి బాధ్యత అని ఈ సందర్భంగా అన్నారు. మంచి వ్యక్తిని ఓటు ద్వారా ఎన్నుకుంటే భావితరాల భవిష్యత్తుకు ఉపయోగకరంగా ఉంటుందని తెలియజేశారు. ఏది ఏమైనా ఇకనైనా మనం మార్పు చెందాల్సిన అవసరం ఉందని మార్పు చెందకపోతే ఈ సమాజం ప్రమాదంలో పడే అవకాశం ఉందని అన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ ద్రోహులు స్వార్ధపరులు లెక్కలేనని హామీలు ఇస్తూ మన ఓట్లు దండుకునే ప్రయత్నం చేస్తారని అలాంటి దుర్మార్గులను గుర్తించి వారికి తగిన బుద్ధి చెబుతూ నిస్వార్థంతో ఓటు వేసి భారత రాజ్యాంగాన్ని మన హక్కులను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా అన్నారు. అతి త్వరలో నేను రాసిన ఓటును అమ్ముకోకు బానిసగా మారబోకు పాట ముందుకు వస్తుందని కచ్చితంగా ఈ పాటను అందరూ ఆదరించాలని ప్రతి ఇంటి గడపగడపకు తీసుకువెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మహాజన సభను విజయవంతం చేయాలి



**– పిఎసిఎస్ చైర్మన్ మల్లేష్ గౌడ్**

ఆలేరు, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): నేడు ఆలేరు పట్టణంలోని పిఎసిఎస్ కార్యాలయంలో నిర్వహించే మహాజన సభను విజయవంతం చేయాలని ఆలేరు పిఎసిఎస్ చైర్మన్ మొగుల గాని మల్లేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాజనసభ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతున్నందున పిఎసిఎస్ డైరెక్టర్లు, సిబ్బంది, సభ్యులు మరియు రైతులు అధిక సంఖ్యలో సకాలంలో హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

# స్ట్రీట్ లైట్స్ లేక అంధకారంలో జవహర్ నగర్

**నిత్యం 80శాతం స్ట్రీట్ లైట్లు వెలగవు**
**ఇంకొన్ని ప్రాంతాల్లో చిమ్మ చీకట్లు**
**ఎల్ఈడి బల్బులు స్టాక్ సైతం లేవు**



జవహర్ నగర్, సెప్టెంబర్ 28( తీన్మార్ న్యూస్): మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అత్యధిక జనాభా గల ప్రాంతంలో స్ట్రీట్ లైట్ నిర్వహణ అత్యంత అస్తవ్యస్తంగా తయారయింది. 80శాతం పలు కాలనీలో లైట్లు వెలుగవని, కొన్నిచోట్ల రోజంతా వెలుగుతూనే ఉంటాయని, కొన్ని కాలనీలో అసలే వెలగవు, సాయంత్రం ఆరు దాటితే మెయిన్ రోడ్ నుండి ఆయా కాలనీలకు వెళ్లే దారంతా కూడా చీకటిమయం మహిళలు బయటకు రాలేని పరిస్థితి నెలకొందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. స్ట్రీట్ లైట్ వెలగని ప్రాంతాలలో యాక్సిడెంట్లు మరియు గాంజా బ్యాచ్ ఎక్కువగా ఉండడంవల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు డార్క్ స్పాట్లను గుర్తిస్తూ ఆయా కాలనీలో స్ట్రీట్ లైట్లను వేయాలని ఇక్కడి ప్రజలు మున్సిపల్ అధికారులను వేడుకుంటున్నారు.

# ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

గంభీరావుపేట, : నాబార్డు ఆధ్వర్యంలో ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని మహిళలకు నాఫ్స్ కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దమ్మన్నపేటలో శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఫ్యాబ్రిక్ పెయింటింగ్‌పై ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమని కొనియాడారు. 15 రోజుల పాటు శిక్షణ అనంతరం సర్టిఫికెట్‌తో పాటు 750 ట్కస్టైపెండ్ అందిస్తారని తెలిపారు. గ్రామానికి చెందిన వంగ పుల్లమ్మ, ఎల్లారెడ్డి మృతి చెందగా బాధిత కుటుంబాలను రవీందర్‌రావు పరామర్శించారు.

# నకిరేకల్ బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**– రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం**

**– ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**







ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయం అని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం చిట్యాల మండలం, పెద్దకాపర్తికి చెందిన వివిధ పార్టీ నుంచి 100 కుటుంబాలు గుంటోజు యాదగిరి బీఆర్ఎస్ జిల్లా నాయకులు, ముద్దసాని రమణారెడ్డి ఆధ్వర్యంలో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ లో చేరిన వారికి గులాబీ కండువాలను కప్పి ఎమ్మెల్యే చిరుమర్తి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలు, పట్టణాల రూపురేఖలు మారిపోయాయని అన్నారు. ప్రతీ గ్రామంలో పల్లె ప్రకృతి వనం, వైకుంఠధామం, డంపింగ్ యార్డు, రైతు వేదికలను ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం అధిక మొత్తంలో నిధులు మంజూరు చేస్తున్నదని అన్నారు. ప్రతీ పల్లెకు పక్కా రోడ్డును నిర్మించాలనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని అన్నారు. రైతులకు పంట పెట్టుబడిసాయం చేయాలనే ధృఢ సంకల్పంతో రైతు బంధు, రైతు బీమా వంటి చారిత్రాత్మక పథకాలను సీఎం కేసీఆర్ రూపకల్పన చేశారని అన్నారు. పేదింటి ఆడపిల్లల పెండ్లి కోసం కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాల ద్వారా రూ.1,00,116 మేనమామ కట్నంగా ప్రభుత్వం అందజేస్తున్నదని చెప్పారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యంగులు, వృద్ధులకు, బీడీ కార్మికులకు ప్రభుత్వం పెన్షన్ అందజేస్తున్నదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ఎమ్మెల్యే చిరుమర్తి పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో బత్తుల యాదయ్య, దొడ్డి వెంకన్న, ఓర్సు శంకర్, గుండబోయిన మహేష్, తోటకూర సైదులు, తెల్సురి లింగయ్య, యాదవ్ తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు చింతకింది తిరుమలయ్య, కార్యదర్శి తోటకూరి లింగస్వామి, వార్డు సభ్యులు చేకూరి బాబు రావు భవాని, తోటకురి లక్ష్మమ్మ, తెల్సురి లింగయ్య, సుగుణమ్మ, గుండెపురి చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్ వాడి ఉద్యోగుల సమ్మెకు మద్దతు

**– తెలిపిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

పెబ్బేరు, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): గత 18 రోజులుగా అంగన్ వాడి ఉద్యోగులు పెబ్బేరు మండల కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయంలో చేస్తున్న సమ్మెకు మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నేడు ధర్నా లో పాల్గొని వారికి సంగిభావం తెలిపారు. మాట్లాడుతూ అంగన్వాడి టీచర్లు, ఆయాలు అడుగుతున్న సమాన పనికి సమాన వేతనం డిమాండ్ న్యాయమైనదని, రూ.26,000/- రూపాయలు జీతం ఇవ్వాలని, ప్రస్తుతం వారికి ఇస్తున్న జీతంతో కుటుంబపోషన ఇబ్బందిగా ఉందని, ప్రభుత్వ ఉద్యోగుల మాదిరి తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కిశ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయ్ వర్ధన్ రెడ్డి, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కారుపాకుల వెంకట్రాములు యాదవ్, జిల్లా ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షుడు గంధం రాజశేఖర్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు గంధం రంజిత్ కుమార్, మాజీ జిల్లా బిసి సెల్ నాయకులు రాములు యాదవ్, జిల్లా సోసిల్ మీడియా ఇంచార్జ్ చంద్ర శేఖర్, మాజీ ఎంపిటిసి మన్యం, టౌన్ యూత్ అధ్యక్షుడు సాయి గౌడ్, టౌన్ ఉపాధ్యక్షుడు సునీల్ కుమార్, నాయకులు వినయ్, శ్రీను, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**– రామావత్ రమేష్ నాయక్**



దేవరకొండ, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): దేవరకొండలో అంగన్వాడీలు చేస్తున్న నిరావాదిక సమ్మె 18 రోజు చేస్తున్న నిరావాదిక సమ్మెకు రామావత్ రమేష్ నాయక్ మద్దతు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో ఆయాలు టీచర్లు గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారాన్ని అందిస్తూ వారి చంటి బిడ్డలను కూడా తమ బిడ్డ లాగానే సాగుతూ వారి భవిష్యత్తుకు పునాది వేసేటువంటి అంగన్వాడీ ఆయాలు టీచర్లు ఇవాళ సమ్మె చేసే పరిస్థితి వచ్చింది అంటే ఈ తెలంగాణలో ఎంత దౌర్భాగ్యమైనటువంటి పరిపాలన నడుస్తుందని అర్థం చేసుకోవచ్చు ప్రభుత్వం వెంటనే స్పందించి వెంటనే వారి డిమాండ్లను పరిష్కరించాలని వారు ఏమి కూడా గొంతెమ్మ కోరికలు కోరట్లేదు కేసీఆర్ మీ ఫామ్ హౌస్ లో వాట అడగట్లేదు మీ బిడ్డకు ఇచ్చినట్టు ఎమ్మెల్సీ పదవినో నీ కొడుకుకి ఇచ్చినటువంటి మంత్రి పదవినో మీ అల్లుళ్ళకి ఇచ్చిన మంత్రి పదవి ఎంపీ పదవులు అడగడం లేదు వారి పొట్ట నింపుకోవడం కోసం వారి బిడ్డల భవిష్యత్తు కోసం కనీస వేతనం అడుగుతా ఉన్నారు ప్రమాద భీమా అడుగుతా ఉన్నారు. రిటర్మెంట్ పింఛన్ అడుగుతా ఉన్నారు మీ ఇంట్లో కెళ్ళి మీ ఫామ్ హౌస్ లోకి వెళ్లి వాటా అడగట్లేదు మీరు ముఖ్యమంత్రిగా ఉన్నారు. కాబట్టి ఈ సమస్యను వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలి 18 రోజులుగా వాళ్ళు సమ్మె చేస్తున్న కూడా మీరు స్పందిస్తలేరు అని అంటే మీకు ప్రజల పైన ఎటువంటి ప్రేమ ఉన్నదో మాకు అర్థమైతే ఉన్నదని, ఈ సందర్భంగా చెబుతూ ప్రభుత్వం వెంటనే అంగన్వాడి డిమాండ్లను పరిష్కరించకపోతే బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రగతి భవన్ ముట్టడించి ప్రగతి భవన్ నుండి నిన్ను తరుముదామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఆయాలు టీచర్లు ఏఐటీయూసీ నాయకులు బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు మహమ్మద్ ఇమ్రాన్, మంగు నాయక్, దత్తు నాయక్, స్వామి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులకు ప్రోత్సాహకాలు

**– రీజనల్ మేనేజర్ శ్రీదేవి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ మాధవి**





యాదగిరిగుట్ట, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): డిపో లో ఆగష్టు మరియు సెప్టెంబర్ నెలలో ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన ఆర్టీసీ ఉద్యోగులకు నల్లగొండ రీజనల్ మేనేజర్ ఎస్. శ్రీదేవి, డిప్యూటీ రీజనల్ మేనేజర్ ఎస్ మాధవి ల చేతులమీదుగా బుదవారం రాత్రి ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ ఎస్ .శ్రీదేవి మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ ప్రగతి చక్రం" పురస్కారాల పేరుతో ఆర్టీసీ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు, నగదును అందజేస్తామని ఆమె తెలిపారు. ఉత్తమ ఆర్టీసీ ఉద్యోగులుగా గుర్తింపు పొందిన కండక్టర్లు జి. తిరుమలయ్య, వి. నారాయణ, ఎన్. కరణలాల్, ఎం డి. నిజాముద్దీన్, డ్రైవర్లు ఎం. ఎన్. రెడ్డి, కె. లవయ్య, కే.యాదయ్య , ఎస్ యాదయ్య, మెకానిక్ లు ఎ. బాబూలాల్, మల్లేష్ లను ఆమె అభినందించారు. ప్రతి ఆర్టీసీ ఉద్యోగి ఉత్తమ ఉద్యోగులుగా గుర్తింపు పొందుటకు కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి. శ్రీనివాస్ అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, ఏఈ హనుమా నాయక్ మరియు ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ దగ్గర ప్రారంభమైన మధ్యాహ్న భోజన పథక కార్మికుల నిరవధిక సమ్మె

**– పాల్గొన్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్,జిల్లా సహయకారదర్శి పెండ్యాల బ్రహ్మయ్య**



యాచారం, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): జీవో నెంబర్ 8 ప్రకారం పెంచిన జీతాలను వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు డి జగదీష్, జిల్లా సహాయ కార్యదర్శి పెండ్యాల బ్రహ్మయ్య ప్రభుత్వాని డిమాండ్ చేశారు. యాచారం మండలంలో యాచారం గ్రామ పంచాయతీ ముందు మధ్యాహ్న భోజన కార్మికులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పెరుగుతున్న నిత్యవసరాల ధరలకు అనుగుణంగా కొత్త మెనును సవరించాలని, మార్కెట్ ధరలకు అనుగుణంగా కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, అవసరమైన వంట గ్యాస్ సబ్సిడీకి ఇవ్వాలని, ఎలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలు ఇవ్వాలని రెండు జతల కాటన్ యూనిఫామ్ లు ఇవ్వాలని, మధ్యాహ్న భోజన పథకాన్ని అక్షయపాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పడం ఆపాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందునాయక్, మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ నాయకులు మల్లారి సువర్ణ, నరేందర్, పద్మ, అంశమ్మ, జగిని, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపిన జనగాం ఉపేందర్ రెడ్డి



ఆలేరు, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): అంగన్ వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని కోరుతూ గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అంగన్ వాడిల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. కనీస వేతనం 26వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. పెన్షన్ ఐఎస్ ఐ సదుపాయం కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటీ చెల్లించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్లకు రూ. 10 లక్షలు,హెల్పర్లకు రూ. 5 లక్షలు చెల్లించాలన్నారు. వేతనంలో సగం పెన్షన్ నిర్ణయించాలని, 60 సంవత్సరాలు దాటిన అంగన్ వాడీ ఉద్యోగులు, వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాద బీమా సౌకర్యం రూ.5లక్షలు చెల్లించాల ప్రభుత్వం డిమాండ్ చేస్తూ వారికి నిరసన ఖర్చుల నిమిత్తం రూ.5000/- రూపాయలను విరాళం అందజేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద అంబర్ పేట్ లో వివిధ గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు

**– పాల్గొన్న ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ సీనియర్ నాయకులు దండెం రాంరెడ్డి**





ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): గణేష్ ఉత్సవాలు సందర్భంగా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ,పెద్ద అంబర్ పేట్ లోని గాంధీ బొమ్మ వద్ద, సాయినగర్ కాలనీ శ్రీ సాయిబాబా దేవాలయంలో కొలువుదీరిన గణనాథులను ఇబ్రహీంపట్నం టీపీసీసీ కార్యదర్శి, ప్రచార కమిటీ కార్యనిర్వహక సభ్యులు దండెం రాంరెడ్డి దర్శించుకొని అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. అనంతరం రాంరెడ్డి స్వయంగా భక్తులకు అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ యొక్క కార్యక్రమంలో 7వ వార్డు కౌన్సిలర్ దండెం కృష్ణా రెడ్డి, 6వ వార్డు కౌన్సిలర్ పసుల రాజేందర్, మాజీ కౌన్సిలర్ గంట లక్ష్మారెడ్డి, సురకంటి రాజశేఖర్ రెడ్డి, రఘు, శ్రీనివాస్ గుప్త, మహేష్ గౌడ్, అంజి గౌడ్, లక్ష్మణ్, యువకులు, భక్తులు తధితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహ్మద్ ప్రవక్త జన్మదినం



పెబ్బేరు, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): మహ్మద్ ప్రవక్త జయంతి సందర్భంగా గురువారం మిలాద్ ఉన్ నబీ వేడుకలను పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలో ముస్లింలు ఘనంగా నిర్వహించారు. మైనార్టీ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. బుధవారం రాత్రి జాగరణ చేసి గురువారం ఉదయం ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. మహ్మద్ ప్రవక్త సందేశాన్ని చాటుతూ ప్రార్థన నిర్వహించారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ మహ్మద్ ప్రవక్త ప్రపంచానికి ఇచ్చిన శాంతి సందేశాన్ని అందరూ పాటిస్తే సుఖసంతోషాలతో జీవించడం సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ నాయకులు జామా మస్జీద్ కమిటీ సభ్యులు, యూత్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# 29న ఐటి మంత్రి కెటిఆర్ వనపర్తి పర్యటన

**– పాలిటెక్నిక్ గ్రౌండ్లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలి**

**– కౌన్సిలర్ గోపి బాబు**



వనపర్తి టౌన్, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): ఈనెల 29న వనపర్తి ఐటి మంత్రి కే. తారక రామారావు పర్యటన సందర్భంగా పాలిటెక్నిక్ మైదానంలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు పెబ్బేర్ మున్సిపాలిటీ 12వార్డుల నుంచి పెద్ద సంఖ్యలో జనాన్ని తరలించాలని సభ విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని వర్గాల ప్రజలను జన సమీకరణ చేయాలని గోపి బాబు కోరారు. తెలంగాణ వచ్చిన తర్వాత తెలంగాణ అభివృద్ధి దేశంలోనే నెంబర్ 1గా ఉ ఒదన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోని వనపర్తి నేడు తెలంగాణ వచ్చాక అనేక రకాలుగా అభివృద్ధి చెందిందన్నారు.

# హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిమజ్జనానికి ముస్తాబైన గణపతి





**– మీ చల్లని దీవెనలు మా గ్రామ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలి**

**– గణపతి ని కోరుకున్న యూత్ సభ్యులు**

వనపర్తి టౌన్, సెప్టెంబర్ 28(తీన్మార్ న్యూస్): హనుమాన్ యూత్ ఆధ్వర్యంలోని 11 రోజులు నిత్య పూజలు అందుకున్న గణపయ్య ఈరోజు నిమజ్జనానికి ముస్తాబయ్యాడు. ఈ కార్యక్రమంలోని యూత్ సభ్యులు మాట్లాడుతూ 11 రోజులు గణపయ్య పూజలు కులమత బేదం లేకుండా కనువిందుగా జరిగాయి. ఈ 11 రోజులు మాల ధారణతో మీ సేవ చేసుకున్నందుకు మా జన్మ ధన్యమైయింది, మీ దీవెనలు మాపై, మా కుటుంబ సభ్యులపై, మా గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాం అని చెప్పారు.

# కబ్జా కోరల్లో.. కాల్వ కట్టలు?

నేరేడుచర్ల,:ఉమ్మడి నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ ఎడమ కాల్వకు సంబంధించిన స్థలాల కబ్జా యథేచ్ఛగా సాగుతున్నా.. ఆ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. తాజాగా సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలంలో ఫత్తేపురం ఆర్–8 ఎత్తిపోతల పథకం పక్కన ఎడమ కాల్వ కట్ట స్థలాన్ని చదును చేసి, మడులుగా మార్చి సాగర్ ఎడమ కాల్వకు పైప్‌లైన్లు వేసి సాగుకు సిద్ధం చేశారు. ప్రభుత్వం సాగర్ ప్రధాన కాల్వతో పాటు మేజర్లకు బౌండరీలు గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని గతేడాది నీటిపారుదలశాఖ అధికారులను ఆదేశించిన విషయం విదితమే. దీనికి సంబంధించి కొన్నిచోట్ల మార్కింగ్ సైతం ఇచ్చారు. ఒకరిని చూసి ఒకరు కాస్త వెడల్పుగా ఉన్న చోట ఆక్రమణలు జరిపి వరి సాగు చేపడుతున్నారు. ఎడమ కాల్వకు ఇరువైపులా కట్టలతో పాటు కొన్ని చోట్ల విశాలంగా స్థలాలు వదిలారు. ఆ స్థలాలను వినియోగించేవారు చాలా చోట్ల ఆక్రమించడంతో కట్టల పరిధి సైతం తగ్గిపోతోంది. కాల్వ కట్టల వెంట నిల్వ ఉంచిన ఎత్తయిన మట్టి గుట్టలు కాస్తా కనుమరుగై పోతుండటంతో భవిష్యత్తులో కాల్వ కట్టలకు గండ్ల ముప్పు పెరగనుంది. ఇదే పంచాయతీ పరిధిలో సాగర్ కాల్వల నిర్మాణ సమయంలో ఏర్పాటు చేసిన ప్లాంట్ స్థలాలు సైతం ఇప్పటికే ఆక్రమణల పాలయ్యాయి. మేడారం శివారులోనూ కాల్వ కట్టల ఆక్రమణ ఎక్కువగా ఉంది. జాన్‌పహాడ్ మేజర్ పరిధిలోని ఆర్–3 కాల్వను నేరేడుచర్ల పట్టణంలో ఓ వైపు కట్ట రెండు, మూడు కిలోమీటర్ల మేర పూర్తిగా ఆక్రమించేశారు.



దీనికి తోడు పట్టణవాసులు కాల్వలో వ్యర్థాలు పోస్తుండటంతో రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. మిర్యాలగూడ, హుజూర్‌నగర్ ప్రాంతాలలో కాల్వకట్టల ఆక్రమణలపై పలుసార్లు స్థానికులు ఫిర్యాదులు చేసినా ఫలితం లేదు. ఆక్రమణలకు గురవుతున్న స్థలాన్ని రెవెన్యూశాఖ హరితహారం, ఇతర ప్రభుత్వ అవసరాల కోసం ఏడెకరాల వరకు గ్రామపంచాయతీకి అప్పగించింది. ఈ ఆక్రమణలను వారే నిలువరించాల్సి ఉంటుంది. సాగర్ ఎడమ కాల్వ స్థలాలను ఆక్రమిస్తున్న విషయం వాస్తవమే. ప్రభుత్వం ఈ విషయంలో స్పష్టమైన ఆదేశాలు ఇస్తే తప్ప వీటిని ఆపలేని పరిస్థితి. చాలా చోట్ల ఇప్పటికే కాల్వ స్థలాల ఆక్రమణలు జరిగాయి. ఫత్తేపురం వద్ద జరుగుతున్న ఆక్రమణలను నిలువరిస్తాం.

# ధరణిలో పేరు కనిపిస్తే.. మళ్లీ విక్రయం!

నాగర్‌కర్నూల్:ధరణి రాక ముందు భూముల రిజిస్ట్రేషన్ చేయించుకున్న తర్వాత మ్యుటేషన్ చేయించుకోకపోతే ఆ భూములన్నీ మళ్లీ ధరణిలో పాత పేర్లపైనే కనిపిస్తున్నాయి. దీనిని ఆసరాగా తీసుకొని కొందరు ఆయా భూములు తమవే అంటూ మళ్లీ అమ్ముకుంటున్నారు. భూముల ధరలు పెరగటంతో అనేక వివాదాలకు దారి తీస్తున్నాయి. ధరణిలో పాత యజమానుల పేర్లు వస్తున్నా.. తహసీల్దార్లు ఏమి చేయలేకపోతున్నారు. బాధితులు సంప్రదిస్తే న్యాయస్థానాన్ని ఆశ్రయించాలని సూచిస్తున్నారు. ప్రతి సోమవారం కలెక్టరేట్లలో నిర్వహించే ప్రజావాణికి సైతం 90 శాతం దరఖాస్తులు భూ వివాదాలకు సంబంధించినవే ఉంటున్నాయి. కోర్టులకు వెళ్లిన సర్వే నంబర్లన్నింటికి ధరణిలో ఎలాంటి లావాదేవీలు జరుపకుండా నిలిపివేస్తున్నారు. దీంతో చాలా మంది రైతులకు ఇబ్బందులు తప్పడం లేదు. నాగర్‌కర్నూల్ మండలం శ్రీపురం రోడ్డులో రమేశ్ 1.20 ఎకరాల భూమిని ధరణి రాకముందు కొనుగోలు చేశారు. మ్యుటేషన్ చేయించుకునే సమయంలోనే ధరణి వచ్చేసింది. ధరణిలో రమేశ్‌కు అమ్మిన వ్యక్తి పేరు కనిపించింది. దీంతో ఆ భూమిని పాత యజమాని మళ్లీ ఇతరులకు అమ్ముకున్నాడు. ఆ భూమి విలువ ప్రస్తుతం రూ.40లక్షలు. దీంతో రమేశ్ ఏమి చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో అధికారుల చుట్టూ తిరుగుతున్నాడు. నాగర్‌కర్నూల్ మండలం నాగనూల్ శివారులో మధుసూదన్ 1.30 ఎకరాల భూమిని కొనుగోలు చేసి మ్యుటేషన్ చేయించుకోలేదు. ఆ తర్వాత అతను మ్యుటేషన్‌కు వెళ్లే సరికే ఆ భూమి ఇద్దరి చేతులు మారింది. దీనికి పక్కనే ఉన్న ఆరు ఎకరాల భూమి ఇదే సర్వే నంబరు కావడం, ఎకరా భూమి రూ.40లక్షలకు పైగా ఉండటంతో వివాదాస్పదమైంది. నిత్యం



ఘర్షణలు చోటు చేసుకుంటున్నాయి. కొల్లాపూర్, కొడేరు, పెద్దకొత్తపల్లి మండలాల్లో ధరలు పెరుగటంతో గతంలో అమ్మిన వారే ధరణిలో తమ పేర్లు వచ్చాయనే నెపంతో మళ్లీ అమ్ముకున్న సంఘటనలు 10 వరకు ఉన్నాయి. అవన్ని ఇప్పుడు కోర్టు వివాదంలో నడుస్తున్నాయి. ధరణి కంటే ముందు రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు ఇప్పుడు ధరణిలో పాత పేర్లే వస్తే పెండింగ్ మ్యూటేషన్ కింద దరఖాస్తులు చేసుకోవాలి. అప్పటికే ధరణిలో పేరు ఉన్న వ్యక్తి నిజాయతీ తప్పి లావాదేవీలు జరిపితే కోర్టుకు వెళ్లాల్సిందే. న్యాయస్థానం ద్వారా ఆదేశాలు తెచ్చుకొని అమలు చేసుకోవాలి. ఇప్పుడు అలాంటివి సరిచేయటానికి తహసీల్దార్ల వద్ద ఎలాంటి అధికారాలు లేవు. కొన్ని చోట్ల ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి. తమ పరిధిలో ఉన్నవి చాలా వరకు భూముల సమస్యలను పరిష్కరిస్తున్నాం. కోర్టుల్లో పెండింగ్‌లో ఉంటేనే పెండింగ్‌లో ఉంటున్నాయి.

# చిరు వ్యాపారుల బతుకుల్లో ఆర్థిక వెలుగు



వనపర్తి, :కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పురపాలికల్లోని వీధి వ్యాపారుల అభ్యున్నతికి పెద్దపీట వేయడంతో వారిలో భరోసా పెరిగింది. వేలకు వేల రూపాయల అద్దెలు, రూ.లక్షల్లో అడ్వాన్సులు చెల్లించలేక రహదారుల వెంట చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్న వారికి ఆర్థికంగా మరింత చేయూతనిచ్చేందుకు కేంద్రం బడ్జెట్‌లో ప్రత్యేక నిధులు కేటా యించింది. మూడేళ్ల క్రితం కొవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించడంతో రోజూ ఫుట్‌పాత్‌లపై కూర్చుని చిరు వ్యాపారాలు చేసుకునే వీధి వ్యాపారుల జీవితాలు ఒక్కసారిగా కుదేలయ్యాయి. ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆ సమయంలో కేంద్ర ప్రభుత్వం స్పందించి వీధి వ్యాపారులను ఆదుకునేందుకు ప్రధానమంత్రి స్వనిధి (ఆత్మనిర్భర్) పథకాన్ని ప్రవేశపెట్టి చేయూతనిచ్చింది. పట్టణ పేదల నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో సర్వే చేయించి, అర్హులైన చిరు వ్యాపారులను గుర్తించి, వారికి గుర్తింపుపత్రాలిచ్చారు. ఎంపికచేసిన వారికి మొదటి, రెండో విడతల్లో రుణ సాయం అందించి ఆదుకుంది. వన పర్తి జిల్లాలోని అయిదు పురపాలక సంఘాల్లో కలిపి మొత్తం 6611 మంది వీధివ్యాపారులున్నట్టు గుర్తించి గుర్తింపుపత్రాలు ఇచ్చారు. వీరి ఉపాధిని మెరుగుపరిచేందుకు ఆత్మనిర్భర్ పథకం కింద మొదటి విడతగా రూ.10 వేలు అందించారు. డబ్బు తీసుకున్నవారు సకాలంలో చెల్లిస్తే రెండో విడతలో రూ.20 వేలు ఇచ్చారు. తాజాగా కేంద్ర ప్రభుత్వ ప్రకటనలో ఈ రుణపరిమితి రూ.లక్ష వరకు పెరగనుంది. ఆత్మనిర్భర్ పథకం కింద కూరగాయల వ్యాపారానికి రెండు విడతల రుణం తీసుకున్నా. మార్చి నుంచి రుణం పెంచి ఇస్తారని తెలిసింది. మేము కంతులు చెల్లించిన దాన్ని బట్టి రూ.లక్ష వరకు రుణమిస్తారని అంటున్నారు. అలాగైతే నా కూరగాయల దుకాణాన్ని మరింతగా విస్తరించి వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటా. కరోనా కాలంలో పండ్ల వ్యాపారం పూర్తిగా కుదేలై అప్పు పుట్టలేదు. దీంతో పురపాలిక ద్వారా రుణాలిస్తున్నారని తెలిసి దరఖాస్తు చేసుకున్నా. రూ.10 వేల సాయం అందించారు. ఇచ్చిన రుణాన్ని చెల్లించేశా. మళ్లీ రుణం తీసుకుని వ్యాపారాన్ని వృద్ధి చేసుకుంటా. కేంద్రం అందించే ఆర్థిక సాయాన్ని వీధి వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి. దీన్ని కుటుంబ ప్రగతికి ఓ నిచ్చెనగా చేసుకొని, ఆర్థిక ప్రగతి దిశగా సాగాలి. ఏప్రిల్ నుంచి ఆరంభమయ్యే కొత్త ఆర్థిక సంవత్సరంలో రుణ పరిమితి రూ.లక్ష వరకూ పెరగనుంది. అందుకే చిరు వ్యాపారులు చక్కగా తమ వ్యాపారాభివృద్ధికి ఇప్పటినుంచే చక్కటి ప్రణాళిక వేసుకొని, నిధుల్ని సద్వినియోగం చేసుకోవాలి.

# వరుస కడుతున్న వలస కూలీలు


మోర్తాడ్, : పసుపు పంట వచ్చిందంటే ఆర్మూర్ డివిజన్ ఒక కళ సంతరించుకుం టుంది. ఈ ప్రాంతం లో పసుపు పంటను రైతులు అధికంగా పండించడమే అందుకు కారణం. పసుపు పంట చేతికి వచ్చిందంటే పసుపు తవ్వకం నుంచి మార్కెట్‌కు తరలించే వరకు కూలీల అవసరం ఉంటుంది. పసుపు తవ్వకాల నుంచి ఉడకబెట్టేం దుకు మహారాష్ట్ర నుంచి కూలీలు ఈప్రాంతానికి తరలివస్తారు. మహారాష్ట్రలోని నాందేడ్‌తోపాటు చుట్టుపక్కల జిల్లాల నుంచి వేల సంఖ్యలో కూలీలు డిసెంబర్ మాసంలోనే ఇక్కడికి వస్తారు. మా ర్చి వరకు ఇక్కడే ఉంటారు. దాదాపు మూడు వేలకు పైగా కూలీలు మహారాష్ట్ర నుంచి ఇక్కడికి తరలివస్తారని అంచనా. పసుపు తవ్వకాల నుంచి పసుపును మార్కెట్‌కు తరలించే వరకు వివిధ రకాల పనుల కోసం మహారాష్ట్ర నుంచి నిజామాబాద్ జిల్లాకు దాదాపు మూడు వేలకు పైగా కూలీలు ఏటా తరలివస్తుంటారు. ఇక్కడి ప్రాంత రైతులతో సమాచారాన్ని అందుకొని కుటుంబాలతోసహా తరలివచ్చి నాలుగు నెలలపాటు ఇక్కడే ఉంటారు. పసుపు ఆవిరిపట్టే యంత్రాలు కలిగి ఉన్న రైతులు కూలీల గ్యాంగులను ఇక్కడికి రప్పిస్తారు. ఒక్కో గ్యాంగ్‌లో ఎనిమిది నుంచి పది మంది వరకు ఉంటారు. ఈవిధంగా ఆర్మూర్ డివిజన్‌లో దాదాపు మూడు వందల వరకు ఆవిరియంత్రాలు ఉంటాయి. దాదాపు మూడు వేల మంది కూలీలు ఈప్రాంతానికి తరలివస్తుంటారు. పసుపు ఉడకబెట్టే కూలీలను ఎక్కడ చూసినా మహారాష్ట్రకు సంబంధించిన వారే ఉంటారు. పసుపు సీజన్‌లో వచ్చిన కూలీలు ఒక్కొక్కరు కనీసం రూ.40–50వేల వరకు సంపాదించుకుని తిరిగి వెళ్తారు. ఆవిరియంత్రం ద్వారా పసుపును ఉడకబెట్టే మహారాష్ట్ర గ్యాంగులకు డ్రమ్ము పసుపు ఉడకబెట్టినందు కు రూ.80 చెల్లిస్తారు.



వీరు రోజుకు కనీసం 50 డ్ర మ్ముల పసుపును ఉడకబెడతారు. దీంతోపాటు పసుపు తవ్వకానికి వెళ్తుంటారు. సీజన్ ముగిసే వర కు కూలీలు ఇక్కడే ఉంటారు. వీరు గత 15సంవత్సరాలుగా ఈ ప్రాంతానికి పసుపు సీజన్‌లో వస్తున్నారు. మా గ్రామంలో కూడా కూలీ పనులే చేస్తుంటాం. పసుపు సీజన్ వచ్చిందంటే ని జామాబాద్ జిల్లాకు వస్తాం. పసుపు సీజన్ పూర్తయినంక తిరిగి వెళ్తాం. మాగ్యాంగ్‌లో ఎనిమిది మందిమి ఉన్నాం. ప్రతి రోజూ కనీసం రూ.500 ఒక్కో మనిషికి వచ్చేలా చూసుకుంటాం. మేము 15ఏండ్లుగా ఇక్కడికి వస్తున్నాం. మిషన్ ఓనర్ ఫోన్ చేయగానే ఇక్కడికి బయల్దేరుతాం. అందరం కలిసి పసుపును ఉడకబెట్టే పనులు చేస్తాం. ఒక్క డ్రమ్ము పసుపునకు రూ.80 ఇస్తారు. రోజుకు దాదాపు 50 డ్రమ్ముల పసుపును ఉ డకబెడతాం. సీజన్ ముగిసిన తర్వాత ఇంటికి వెళ్తాం.

# పంచాయతీల్లోనూ జనన, మరణ ధ్రువపత్రాలు

ధన్వాడ:జ నన, మరణ ధ్రువపత్రాల జారీలో ప్రస్తుతం మున్సిపాలిటీల్లో అమలు అవుతున్న విధానాన్ని గ్రామ పంచాయతీల్లో ప్రభుత్వం విస్తరించింది. దరఖాస్తును మీ సేవ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయించాలి. ఈ వివరాలను పంచాయతీ కార్యదర్శి ధ్రువీకరించుకున్నాక రికార్డుల్లో నమోదు చేసి ధ్రువపత్రం జారీ చేస్తారు. దీని ఆధారంగా మీ సేవ కేంద్రంలో పత్రాలు పొందవచ్చు. పారదర్శకతకు అవకాశం : చాలా మంది జనన, మరణ ధ్రువపత్రాలు అవసరం వచ్చినప్పుడే కార్యాలయాల చుట్టూ తిరుగుతారు. ఏళ్ల కిందట మరణించిన వ్యక్తుల ఆధారాల సేకరణ కష్టమవుతుంది. న్యాయపరమైన ఇబ్బందులు ఎదుర్కోనే అవకాశం లేకపోలేదు. జనన,మరణ వివరాలను కార్యదర్శి రికార్డుల్లో నమోదు చేసి ఏడాది పాటు పంచాయతీల్లోనే ఉంచుకుంటారు. అనంతరం శాశ్వతప్రతిపాదికన వాటిని తహసీల్దార్లకు అప్పగిస్తారు. వాటి ఆధారంగా ధ్రువపత్రాలు జారీ చేస్తారు. ప్రస్తుత కొత్త విధానం ద్వారా పారదర్శకతకు పెద్దపీట వేసినట్లయ్యింది. ఈ పత్రాలు లేని పక్షంలో సంక్షేమ పథకాలతో సహా ఇతర చిక్కులకు దారి తీసిన ఉదంతాలూ ఉన్నాయి. పత్రాలు కావాల్సిన వారు మీ సేవలో రూ.45 చెల్లించి రాష్ట్రంలో ఎక్కడి నుంచైన పొందే అవకాశం ఉంది. ఆన్‌లైన్ దరఖాస్తు నెంబరు ఎప్పటికీ భద్రంగా ఉంటుంది. మరణించిన వ్యక్తి పేరున ఒకసారి ధ్రువపత్రం జారీ అయితే ఎవరి ప్రమేయం లేకుండానే ఆసరా పింఛను, రేషన్ బియ్యం, ఓటరు కార్డు రద్దవుతుంది. ప్రస్తుతం గ్రామ పంచాయతీల్లో కంప్యూటర్ల కొరత వేధిస్తోంది. జిల్లా వ్యాప్తంగా 13 మండలాలు, 280 గ్రామ పంచాయతీలు ఉంటే 50 లోపు పంచాయతీ కార్యాలయాలకే కంప్యూటర్లు అందజేశారు. వీటి నిర్వహణకు కార్యదర్శులకు ఎలాంటి



శిక్షణ ఇవ్వలేదు. ధన్వాడ మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం నాలుగు పంచాయతీలకే కంప్యూటర్లు అందజేశారు. వీటి నిర్వహణపై శిక్షణ ఇవ్వని కారణంగా రెండు కంప్యూటర్లను మండల పరిషత్ కార్యాలయంలో ఉంచి ప్రత్యేకంగా ఒక వ్యక్తిని నియమించుకొని ఆపరేట్ చేస్తున్నారు. ప్రస్తుతం కంప్యూటర్లు లేని పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ కార్యాలయంలోని కంప్యూటర్ ఆపరేటర్‌కే జనన, మరణ దరఖాస్తుదారుడి వివరాలు తెలియజేయాల్సి వస్తోంది. ఈకారణంగా ధ్రువపత్రాల జారీలో జాప్యం జరిగే అవకాశం ఉంది. ప్రతి పంచాయతీకి కంప్యూటర్లు అందజేస్తే లక్ష్యం నెరవేరడంతో పాటు ప్రజలకు మెరుగైన సేవలు అందుతాయి. ప్రతి గ్రామ పంచాయతీకి ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్ ఇవ్వాలని ప్రభుత్వ ఆలోచన. దీనిపై సాధ్యమైనంత త్వరలో నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మండల పరిషత్ కార్యాలయంలోని కంప్యూటర్ల ద్వారా వివరాలు నమోదు చేసుకొని జనన, మరణ ధ్రువపత్రాలు జారీ చేస్తున్నాం.


# బడ్జెట్ వచ్చినా చెల్లింపులేవీ?

మోత్కూరు, : ఒక నెల వేతనం ఆలస్యమైతే నలుగురైదుగురు సభ్యులున్న కుటుంబాన్ని పోషించేందుకు యజమాని నానా ఇబ్బంది ఎదుర్కొంటాడు. అలాంటిది ఈ విద్యా సంవత్సరంలో హాస్టళ్లు తెరిచిన నాటి నుంచి ఎనిమిది నెలలుగా విద్యార్థుల డైట్ బిల్లును ప్రభుత్వం చెల్లించలేదు. దీంతో విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించేందుకు వార్డెన్లు తంటాలు పడుతున్నారు. అయినా ప్రభుత్వానికి పట్టడంలేదని వసతి గృహాల సంక్షేమాధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహాలకు సరుకులు సరఫరా చేసేందుకు ప్రభుత్వం టెండర్లు నిర్వహించి కాంట్రాక్టర్లకు అప్పగించాల్సి ఉంటుంది. కాంట్రాక్టర్లు పాలు, పెరుగు, కూరగాయలు, నిత్యావసర సరుకులు సరఫరా చేస్తారు. కాగా, ప్రస్తుత విద్యాసంవత్సరంలో ప్రభుత్వం టెండర్లు నిర్వహించలేదు. దీంతో వసతి గృహ సంక్షేమాధికారులు సొంతంగా డబ్బు చెల్లించి సరుకులు సరుకులు సమకూర్చుతున్నారు. ఇంటి అవసరాలకు వాడాల్సిన వేతనాన్ని విద్యార్థులకు భోజనం అందించేందుకు వినియోగిస్తున్నారు. అంతేగాక దొరికిన చోటల్లా అప్పు చేసి విద్యార్థుల ఆకలి తీరుస్తున్నారు. ఎనిమిది నెలలుగా ఇదే పరిస్థితి నెలకొంది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 47 గిరిజన సంక్షేమ, 78 వెనుకబడిన తరగతుల సంక్షేమ, 80 ఎస్సీ సంక్షేమ హాస్టళ్లు ఉన్నాయి. మొత్తం 205 హాస్టళ్లలో సుమారు 25వేల మంది విద్యార్థులు వసతి పొందుతున్నారు. వీరికి పౌష్టికాహారం అందించేందు ప్రభుత్వం డైట్ బిల్లులు చెల్లిస్తోంది. 1 నుంచి 7వ తరగతి విద్యార్థులకు ఒక్కొక్కరికి నెలకు రూ.950 ఇస్తోంది. అదేవిధంగా 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు రూ.1100 చొప్పున, కళాశాల విద్యార్థులకు రూ.1500 చొప్పున డైట్ బిల్లు చెల్లిస్తోంది. ఈ ధరలు రెండేళ్ల క్రితం నిర్ణయించిన




కాగా, ప్రస్తుతం మార్కెట్లో నిత్యావసర సరకుల ధరలు రెట్టింపయ్యాయి. అయినా ప్రభుత్వం డైట్ బిల్లును మాత్రం పెంచలేదు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎస్టీ, బీసీ సంక్షేమ విద్యార్థుల వసతి గృహ అధికారులకు హాస్టళ్లు తెరిచిన నాటి (జూన్)నుంచి ఎనిమిది నెలలుగా డైటు బిల్లుల చెల్లింపులు నిలిచాయి. బిల్లులు చేసి ట్రెజరీల్లో ఇచ్చి రెండుమూడు నెలలైనా బిల్లులు మంజూరు కావడంలేదు. గత ఏడాది అక్టోబరు వరకు బడ్జెట్ రిలీజ్ చేసినట్టు ప్రభుత్వం ప్రకటించింది. అయితే అక్టోబరు వరకు బిల్లులు చేసి ట్రెజరీలకు పంపగా, నేటికీ ఒక్క రూపాయి చెల్లించలేదని వార్డెన్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ట్రెజరీలకు పంపిన బిల్లులు నాలుగైదు రోజుల్లో మంజూరు కావడంతోపాటు బ్యాంకుకు వెళ్లేవి. దీంతో వార్డెన్లు బ్యాంకుకు వెళ్లి డబ్బు తీసుకునేవారు. కాగా, ప్రస్తుతం ట్రెజరీలకు పంపిన బిల్లులు మంజూరయ్యాక ఈ–కుబేర్‌కు వెళ్తున్నాయి. ప్రభుత్వ ఆర్థికశాఖ ఈ–కుబేర్ బిల్లులకు డబ్బు చెల్లిస్తుంది. అయితే చెల్లింపులపై ఆర్థికశాఖ ఆంక్షలు విధించడంతో ఈ–కుబేర్‌కు వెళ్తున్న బిల్లులకు డబ్బు మంజూరవడం లేదు. (

# ఇళ్లకు సౌర వెలుగులు



మహబూబ్‌నగర్ :విద్యుత్తు బిల్లు భారీగా రావటం పేద, మధ్య తరగతి కుటుంబాలకు భారంగా మారుతోంది. సరఫరాలో తరచూ అంతరాయాలు తలెత్తుతుండటంతో ఇబ్బందులు పడాల్సి వస్తోంది. సౌర విద్యుత్తు యూనిట్ ఏర్పాటు చేసుకుంటే ఈ ఇబ్బందులేవీ ఉండవు. ఎవరి ఇళ్లపై వారు తమకు అవసరమైన సామర్థ్యం మేరకు సౌర ఫలకాలు ఏర్పాటు చేసుకొని విద్యుత్తును వినియోగించుకునే అవకాశంఉంటుంది. ఈ దిశగా మహిళా సంఘాల సభ్యులను గ్రామీణాభివృద్ధి శాఖ సమాయత్తం చేస్తోంది. జిల్లాకు 200 – 300 యూనిట్ల లక్ష్యం : రాష్ట్ర పునరుద్ధరణీయ ఇంధన వనరుల అభివృద్ధి సంస్థ(టీఎస్ రెడ్కో) మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట జిల్లాలకు ఈ ఏడాదికి 250–300 వరకు సౌర విద్యుత్తు యూనిట్లను కేటాయించింది. జోగులాంబ గద్వాల జిల్లాకు మాత్రం 200 యూనిట్లు కేటాయించింది.. వీటిని సద్వినియోగం చేసుకునేలా స్వయం సహాయక సంఘాల్లో సభ్యులైన మహిళలకు అవగాహన కల్పించి ప్రోత్సహించేందుకు డీఆర్డీఏ సిబ్బంది, పురపాలికల్లో మెప్మా సీసీలను అధికారులు సమయాత్తం చేశారు. సౌర విద్యుత్తు యూనిట్ ఏర్పాటు చేసుకోవాలంటే లబ్ధిదారుకు ఆర్‌సీసీ మిద్దె కలిగిన ఇల్లు ఉండాలి. ప్రస్తుతం వారి గృహానికి నెలకు రూ. 160 నుంచి రూ.225 వరకు విద్యుత్తు బిల్లు వస్తూ ఉండాలి. స్త్రీనిధి ద్వారా రుణం మంజూరు : ఆసక్తి చూపే మహిళా సంఘాల సభ్యులకు 2 లేదా 3 కి.వా. సామర్థ్యం కలిగిన సౌర విద్యుత్తు ఫలకలను రాయితీతో మంజూరు చేసి ఇంటిపై ఏర్పాటు చేస్తారు. రెండు కి.వా. సౌర విద్యుత్తు యూనిట్ ద్వారా రోజూ 8 యూనిట్ల విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది.

# అటవీశాఖ అర్బన్ పార్కు త్వరలో ప్రారంభం



నాగార్జునసాగర్, : నాగార్జునసాగర్ డివిజన్ అటవీశాఖ పరిధిలో నెల్లికల్లు బీట్‌లో రూ.1.50 కోట్లతో 250ఎకరాల్లో ఏర్పాటు చేసిన అటవీశాఖ అర్బన్ పార్కును త్వరలో ప్రారంభిస్తామని అటవీశాఖ రీజినల్ డైరెక్టర్ త్రినాథ్‌కుమార్ తెలిపారు. సాగర్ హిల్‌కాలనీ అటవీశాఖ కార్యాలయాన్ని సందర్శించి, తర్వాత బుద్ధవనం ప్రాజెక్టును తిలకించారు. సమ్మక్క–సారక్క దేవాలయం సమీపంలో నెల్లికల్లు బీట్‌లో ఏర్పాటు చేసిన అర్బన్ పార్కును పరిశీలించారు. పార్కులో నాటిన మొక్కలను మనుబోతులు తింటుడాన్ని గమనించిన ఆయన మనుబోతులు తినని మొక్కలు నాటాలని అధికారులకు సూచించారు. నేరేడు మొక్కలు ఇతర జంతువులు తినకుండా ఉన్నాయని వాటిని ఎక్కువగా నాటాలని సూచించారు. అర్బన్ పార్కులో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలన్నారు. వేసవి కాలం సమీపిస్తున్నందున్న అడవిలో జంతువలు దహార్తిని తీర్చడానికి ఏర్పాటు చేసిన సాసర్ ట్యాంకుల్లో నీళ్లు ఉండేలా చూడాలన్నారు. కార్యక్రమంలో డీఎఫవో రాంబాబు, సాగర్ ఎఫ్‌డీవో సర్వేశ్వర్, ఎఫ్ఎసవో రమేష్ ఉన్నారు. నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని బుద్ధవనం ప్రాజెక్టును అటవీశాఖ రీజనల్ డైరెక్టర్ త్రినాథ్ కుమార్ సందర్శించారు. అటవీశాఖ డివిజన్ పరిధిలో అబివృద్ధి పనుల పరిశీలించేందుకు నాగార్జునసాగర్‌కు వచ్చిన ఆయన బుద్ధవనాన్ని సందర్శించారు. బుద్ధవనంలో మహాస్తూపం, స్తూపవనం, ధ్యాన వనం, జాతక వనాలను తిలకించారు. బుద్ధవనం విశేషాలను పర్యాటక శాఖ గైడ్ సత్యనారాయణ వివరించారు. నక్కలగండి ప్రాజెక్టుతో పాటు నల్లమల అటవీ భూములను అటవీ శాఖ రీజనల్ ఇన్‌స్పెక్టర్ జనరల్ డాక్టర్ త్రినాథరావు సందర్శించారు.

# బోధనకు దూరం.. చదువులపై ప్రభావం



ఆసిఫాబాద్ :భాషా పండితులు తరగతులకు రాకపోవడంతో తెలుగు పాఠ్యాంశాలను సొంతంగానే చదువుకుంటున్న వాంకిడి జడ్పీ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల వ్యవహారం పదో తరగతి విద్యార్థుల చదువులపై ప్రభావం చూపుతోంది. బోధనేతర పనుల్లో తలమునకలైన టీచర్లు తరగతులపై శ్రద్ధ పెట్టలేకపోతున్నారు. దీనికితోడు పదోన్నతుల ప్రక్రియలో తమకు తీరని అన్యాయం జరిగిందంటూ భాషా పండితులు 9, 10 తరగతుల బోధనకు స్వస్తి పలికారు. వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయంలో విద్యార్థులను సిద్ధం చేయాల్సిన సార్లు బదిలీల గోలలో పడి బోధనకు దూరం కావడంతో ఫలితాలపై ప్రభావం పడనుంది. బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుంచి ఉపాధ్యాయులు అదే ధ్యాసలో ఉన్నారు. కోరుకున్న చోటికి బదిలీ అవుతుందా? పదోన్నతి పరిస్థితి ఏంటీ? ముందెవరున్నారు? తర్వాత ఎవరున్నారు? వెబ్ ఆప్షన్లలో ఎక్కడి చూపించాలి. అన్న సమాలోచన చేస్తున్నారు. ఎలాగూ బదిలీ కాబోతున్నామన్న సంబరంలో కొందరు.. బదిలీ లేదు, పదోన్నతి రాదు అన్న నైరాశ్యంలో ఇంకొందరు తరగతి బోధనపై దృష్టి పెట్టలేక పోతున్నారు. జిల్లాలో చాలాచోట్ల పదో తరగతి సిలబస్ దాదాపు పూర్తయినప్పటికీ తదితర పరీక్షలకు సిద్ధం చేయాల్సి ఉంది. ఇందుకు ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక పునశ్చరణ తరగతులు నిర్వహించి ప్రతివారం రివిజన్ టెస్టులు నిర్వహించాల్సి ఉంటుంది. ఈ ఏడాది 6670 మంది పదో తరగతి విద్యార్థులు ఏప్రిల్ 3 నుంచి పరీక్షలు రాయబోతున్నారు. తెలుగు, హిందీ, ఉర్దూ భాషా బోధకులు నిరసన సెగ ఆందోళన కలిగిస్తోంది. వీరంతా ఫిబ్రవరి 1 నుంచి 9, 10 తరగతుల బోధనను బహిష్కరించారు. ప్రధానోపాధ్యాయులకు, డీఈవోలకు వినతి పత్రాలు సమర్పించారు. జిల్లాలో తెలుగు, హిందీ, ఉర్దూ భాషా బోధకులు స్కూల్ అసిస్టెంట్లు 186 పోస్టులకు 173 మంది పనిచేస్తున్నారు. వీరు జిల్లాలో 73 ఉన్నత పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నారు. భాషా స్కూల్ అసిస్టెంట్లు చాలాచోట్ల లేకపోవడంతో భాషా పండితులు 9, 10 తరగతులకు కూడా బోధిస్తున్నారు. తమ జాబ్‌చార్ట్ ప్రకారం 8వ తరగతి లోపే బోధన చేయాల్సి ఉన్నప్పటికీ విద్యాశాఖ తమతో ఉన్నత తరగతులు చెప్పిస్తోందని మొదటి నుంచి నిరసన వ్యక్తం చేస్తూ వచ్చారు. తమ పోస్టులను అప్‌గ్రేడ్ చేయాలని, పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత బదిలీ ప్రక్రియలోను విద్యాశాఖ తమకు మొండిచేయి చూపిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఉన్నత తరగతుల బోధనను బహిష్కరించారు.

# సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలు



ఆసిఫాబాద్, :కాగజ్‌నగర్‌లో సర్కారు భూములకు రక్షణ కరవైంది. రెవెన్యూ రికార్డుల్లోని లొసుగులను ఆసరాగా చేసుకొని అక్రమార్కులు కబ్జాలకు పాల్పడుతున్నారు. అధికారులు ఆలస్యంగా తేరుకొని హెచ్చరించినా వారు పద్ధతి మార్చుకోవడం లేదు. అక్రమంగా నిర్మాణాలు చేపడుతూ స్థలాలను చేజిక్కించుకునే ప్రయత్నం చేస్తున్నారు. దశాబ్దాలుగా వివాదంలో ఉన్న భూములవి. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టారు.. ఓ సంఘం భవనాలు ఉన్న ప్రాంతంలో యథేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రస్తుతం జవహర్ నవోదయఅక్రమ నిర్మాణాలను తొలగించారు. తాజాగా మళ్లీ ఓ వ్యక్తి ఈ భూమిని చదును చేసి గోడలు కడుతుండటం చర్చనీయాంశంగా మారింది. కొంతకాలానికి పలువురు వ్యక్తులు అదే ప్రాంతంలో భవన నిర్మాణ పనులు చేయడం పరిపాటిగా మారింది. కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయం, మరోవైపు రెండు దేవాలయాలు, అగ్నిమాపక కార్యాలయం, ఓ సంఘం భవనాలు ఉన్న ప్రాంతంలో యథేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రస్తుతం జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఆనుకుని దాదాపు మూడు ఎకరాల్లో ప్రహరీ, భవన నిర్మాణ పనులు చేపట్టడం చర్చనీయాంశంగా మారింది. ఈ విషయమై స్థానికులు పాలనాధికారికి గత సోమవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పూర్తిస్థాయిలో విచారణ జరిపి సర్కారు భూములకు రక్షణ కల్పించాలని వారు కోరుతున్నారు. కాగజ్‌నగర్ పట్టణంలో ఈజ్‌గాం వెళ్లే మార్గంలో 253 సర్వే నంబర్లలో 19 ఎకరాల భూమి ఉంది. ఇందులోనే పలు ప్రభుత్వ భవనాలు, ఆలయాలు, పూర్వపు నవోదయ పాఠశాల, మైదానం ఉంది. రెండు, మూడు సంవత్సరాల క్రితం సైతం ఈ భూముల్లో కొందరు వ్యక్తులు నిర్మాణాలకు యత్నించడంతో స్పందించిన అధికారులు స్వాధీనం చేసుకొని ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టారు. రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని బోర్డు పెట్టడం.. కొంతకాలానికి పలువురు వ్యక్తులు అదే ప్రాంతంలో భవన నిర్మాణ పనులు చేయడం పరిపాటిగా మారింది. కాగజ్‌నగర్ జవహర్ నవోదయ విద్యాలయం, మరోవైపు రెండు దేవాలయాలు, అగ్నిమాపక కార్యాలయం, ఓ సంఘం భవనాలు ఉన్న ప్రాంతంలో యథేచ్ఛగా ఆక్రమణలు జరుగుతున్నాయి. ప్రస్తుతం జవహర్ నవోదయఅక్రమ నిర్మాణాలను తొలగించారు. తాజాగా మళ్లీ ఓ వ్యక్తి ఈ భూమిని చదును చేసి గోడలు కడుతుండటం చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే ఈ ప్రాంతంలో గుంట, రెండు గుంటల నుంచి మూడు, సర్వే నంబర్‌కు సంబంధించిన 1954-55కు సంబంధించి ఖాస్రా- పహాణీ దస్త్రాలు లేవు. సరిగ్గా 252 సర్వే నంబర్ వరకు ఉన్నాయి. మిగతా దస్త్రాలేవీ లేవు. ఇదే కార్యాలయంలో 1964-65 సంవత్సరానికి మాత్రం ఖాస్రా పహాణీలో 253 సర్వే నంబర్‌లో భూమి పట్టాగా నమోదై ఉంది. 1954 సంవత్సరానికి సంబంధించిన దస్త్రాలు చూస్తే పట్టా, భూమా, ప్రభుత్వమా అనే విషయం స్పష్టమవుతుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రస్తుతం 253 సర్వే నంబర్‌లో టీఎస్ పెండింగ్‌లో ఉంది. వివాదాస్పదంగా ఉన్న ప్రాంతంలో ఎవరికీ ఈ భూమిపై సంపూర్ణ హక్కులు ఉండవు. అయినా రూ.కోట్ల విలువ చేసే స్థలంలో నిర్మాణాలు సాగుతుండటం పట్ల పలువురు విస్మయం చెందుతున్నారు.

# ఇక రిమ్స్‌లోనే క్యాన్సర్ చికిత్స

ఆదిలాబాద్ :క్యాన్సర్ బాధితులకు కీమోథెరపీ చికిత్సలు అందించేందుకు ఆదిలాబాద్ రిమ్స్‌లోనే రాష్ట్ర సర్కారు ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఎన్‌సీడీ(నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్) ఆధ్వర్యంలో రిమ్స్‌లో క్యాన్సర్ కేర్ కీమో థెరపీ(ప్రత్యేక వార్డు) కేంద్రాన్ని డీఎంహెచ్‌ఓ రాథోడ్ నరేందర్, రిమ్స్ సంచాలకుడు రాథోడ్ జైసింగ్ కేటాయించారు. ఇన్నాళ్లు ఈ చికిత్స పొందటానికి బాధితులు హైదరాబాద్, నిజామాబాద్, మహారాష్ట్రకు వెళ్లాల్సి వచ్చేది. నిరుపేద బాధితులు వ్యయప్రయాసలకు గురయ్యే వారు. ప్రస్తుతం ఈ సమస్య తీరనుంది. జిల్లాలో క్యాన్సర్ బాధితులు దాదాపు 400కు పైగా ఉండవచ్చని వైద్య శాఖ వర్గాల అంచనా. వీరిలో పలువురు బాధితులకు ఈ చికిత్స అవసరం. చాలా మంది హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే, కిమ్స్ ఆసుపత్రులు లేదా మహారాష్ట్రలోని నాగపూర్, యావత్మల్ తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొందరు వారానికి ఒక సారి, మరి కొందరు రెండు, మూడు వారాలు, లేదా నెల రోజులకు ఒక సారి.. తీవ్రతను బట్టి చికిత్స పొందాల్సి ఉంటుంది. నిరుపేదలపై ఆర్థిక భారం పడుతోంది. గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టుగా ఎన్‌సీడీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఖమ్మం, ఆదిలాబాద్, సిరిసిల్ల, సిద్దిపేట ఆసుపత్రుల్లో క్యాన్సర్ కేర్ కీమో థెరపీ కేంద్రాలను ప్రారంభించనుంది. ఇందులో భాగంగా రిమ్స్‌లో ముందస్తుగా అయిదు పడకలతో ప్రత్యేక వార్డును కేటాయించారు. సుశిక్షితులైన సిబ్బందితో ఈ వార్డులో బాధితులకు వైద్యం అందించనున్నారు. ఇద్దరు స్టాఫ్‌నర్సులకు చికిత్స



అందించే విధానంపై హైదరాబాద్‌లోని ఎంఎన్‌జే, కిమ్స్ ఆసుపత్రుల్లో శిక్షణ పూర్తి చేశారు. ఇప్పటికే ప్రత్యేక వైద్య నిపుణుడు ఒకరు స్థానికంగా ఒక బాధితునికి కీమో థెరపీ విజయవంతంగా పూర్తి చేశారు. ఈ వార్డుకు ప్రత్యేకంగా ఇద్దరు స్టాఫ్‌నర్సులతో పాటు ఇద్దరు వైద్యులను సైతం నియమించనున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న కీమో థెరపిస్టులు ఇద్దరు సీనియర్ రెసిడెన్సీ వైద్యులు ఉన్నారు. వీరికి మరింత శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తయ్యాక వార్డును ప్రారంభించనున్నారు. రిమ్స్‌లో ప్రత్యేక వార్డును కీమో థెరపీ అందించటానికి కేటాయించాం. స్థానికంగా అందుబాటులో ఉన్న సీనియర్ రెసిడెన్సీ వైద్యులకు శిక్షణ ఇప్పిస్తాం. అనంతరం ఈ వార్డులో ప్రారంభిస్తాం. బాధితులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన బాధలు ఉండవు. వైద్యులు సూచించిన మేరకు ఇక్కడ చికిత్సలు అందజేస్తాం.

# చిన్న పంచాయతీలకు ట్రాక్టర్ల కష్టాలు

బోథ్:- చిన్న పంచాయతీల్లో ఖర్చు అధికంగా ఉంటోంది. పంచాయతీల్లో చిన్న పాటి సమస్యల పరిష్కారానికి సైతం డబ్బులు వెచ్చించాల్సి ఉంటుంది. ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు తక్కువ కావడం, వీటికి ఎలాంటి ఆదాయ మార్గాలు లేకపోవడంతో సమస్యలు తలెత్తుతున్నాయి. ఈ పరిస్థితి జిల్లాలోని అన్ని చిన్న పంచాయతీల్లో ఉంది.గ్రామీణ ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ట్రాక్టర్లు చిన్న పంచాయతీలకు భారంగా మారాయి. బ్యాంకుల ద్వారా తీసుకున్న ట్రాక్టర్లకు పంచాయతీలు ప్రతి నెలా కిస్తీల రూపంలో డబ్బులు చెల్లించాలి. అయితే చిన్న పంచాయతీలకు ఎలాంటి ఆదాయ మార్గాలు లేకపోవడంతో ప్రస్తుతం వారు కిస్తీలు చెల్లించలేని పరిస్థితి. ట్రాక్టర్లు తీసుకున్న పంచాయతీలకు బ్యాంకుల నుంచి నోటీసులు సైతం వచ్చే పరిస్థితులు ఉన్నాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా 18 మండలాలకుగాను 468 పంచాయతీలు ఉన్నాయి. ఇందులో చిన్న పంచాయతీలు దాదాపు 200 ఉంటాయి. ప్రతి పల్లెలో పారిశుద్ధ్యాన్ని మెరుగు పరిచే ఉద్దేశంతో ట్రాక్టర్లను మంజూరు చేశారు. వీటి నిర్వహణ ఖర్చు మొత్తం పంచాయతీలే మోయాల్సి ఉంటుంది. ప్రతి నెలా ట్రాక్టర్ల కొనుగోలు కిస్తీలు, డీజిల్ వ్యయం, మరమ్మతులు, రహదారి పన్నులు, పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు చెల్లించాల్సి రావటంతో చిన్న పంచాయతీల్లో వచ్చే నిధుల్లో ఎక్కువ శాతం వాటికే ఖర్చవుతున్నాయి. వాహనాల కొనుగోలు సమయంలో రహదారి పన్ను రద్దు చేయించాలని సర్పంచులు డిమాండ్ చేసినా ఫలితంలేదు. ఈ ఖర్చుల భారం నుంచి పంచాయతీలను గట్టెక్కించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు సమకూర్చాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే ఆయా పంచాయతీల్లో విద్యుత్తు ఛార్జీల మోతతో అధిక డబ్బులను విద్యుత్తుకు చెల్లించాల్సిన దుస్థితి నెలకొంది. చిన్న పంచాయతీల్లో వసూలయ్యే ఏడాది ఇంటి పన్ను రెండు, మూడు నెలల కిస్తులకు కూడా సరిపోవడం లేదని సర్పంచులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాగునీటికి మిషన్ భగీరథ రావడంతో నీటి పన్నును పూర్తిగా రద్దు చేశారు. దీంతో ప్రభుత్వం ఇచ్చే పల్లె ప్రగతి నిధులే



దిక్కవుతున్నాయి. పంచాయతీలకు గరిష్ఠంగా వచ్చే నిధులు ఏడాదికి రూ.10 నుంచి రూ.15 లక్షలు ఉంటుంది. వచ్చే నిధుల్లో ట్రాక్టర్ల కిస్తులు, మరమ్మతులు డీజిల్ కోసం ఏటా 6.50 లక్షల వరకు ఖర్చవుతున్న పరిస్థితి ఉంది. వచ్చే నిధుల్లో సగం వీటికే సరిపోతే అభివృద్ధి పనులను చేయడం ఎలా అన్న సందిగ్ధత నెలకొంది. పిప్పల్‌ధరి పంచాయతీని కొంతకాలంగా నిధుల కొరత వేధిస్తోంది. చిన్నపంచాయతీ కావడంతో ఆదాయమార్గాలు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ పంచాయతీకి ట్రాక్టర్ నిర్వహణ భారంగా మారింది. బ్యాంకు నుంచి తీసుకున్న రుణాన్ని నెల వారీగా తిరిగి చెల్లించలేక సతమతమవుతున్నారు. నెలల నుంచి సక్రమంగా కిస్తీలు చెల్లించకపోవడంతో బ్యాంకు అధికారులు నోటీసులు జారీ చేసే అవకాశం ఉంది. జిల్లాలోని చిన్న పంచాయతీల్లో ఎదురవుతున్న సమస్య వాస్తవమే. పరిష్కారానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నాం. కొన్ని పంచాయతీల్లో ఇంటిపన్ను వసూలు చేస్తున్నాం. జనరల్‌ఫండ్ నిధులను సైతం ఉపయోగించి సమస్యను పరిష్కరిస్తాం. పంచాయతీలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక దృష్టి సారిస్తాం.

# పేట' ఆసుపత్రికి మరిన్ని వసతులు

అశ్వారావుపేట : పేదల సంక్షేమం, అన్ని వర్గాల ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం రూ.వేలకోట్లు ఖర్చు చేసి ఆసుపత్రుల్లో సకల సౌకర్యాలు కల్పిస్తుందని, పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందేలా నిరంతరం పాటుపడుతుందని అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేట సామాజిక ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆపరేషన్ థియేటర్, ఎన్‌సీడీ క్లినిక్, ఐటీడీఏ నిధులు రూ. 10లక్షలతో నిర్మించిన వెయిటింగ్ హాల్, ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరాన్ని ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ఆవరణ అంతా కలియ తిరిగి రోగులకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. రోగులను ఆపరేషన్లకు ఇతర ప్రాంతాలకు వెళ్లకుండా అవగాహన కలిగించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆసుపత్రి వైద్యులు, ఇతర అధికారులు ఘనంగా సత్కరించారు. అనంతరం డీసీహెచ్ఎస్ రవిబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మెచ్చా మాట్లాడుతూ రాష్ట్రానికి చివరన ఉన్న అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజల ఆరోగ్య పరంగా ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలనే లక్ష్యంతో సీహెచ్‌సీలో వీటిని ఏర్పాటు చేయించటం జరిగిందన్నారు. అశ్వారావుపేట ఆసుపత్రిలో మరిన్ని సౌకర్యాల కల్పనకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. పేద ప్రజలకు అన్ని వసతులలో వైద్యసేవలు అందించేందుకు సీఎం కేసీఆర్ నిరంతరం పాటుపడుతున్నారని, రాష్ట్రంలో కొత్తగా మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేయించటం, ఆసుపత్రులలో కార్పొరేట్ స్థాయిలో అన్ని పరీక్షలు చేసి వైద్యం అందేలా చేస్తున్న ఘనత



ఒక్క సీఎం కేసీఆర్‌కు దక్కుతుందన్నారు. బిడ్డ పుట్టిన నాటి నుంచి కేసీఆర్ కిట్టు అందిస్తూ వారి ఆరోగ్యానికి నిరంతరం పాటుపడుతున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణా ప్రభుత్వమన్నారు. ప్రజలు అశ్వారావుపేటలో ఏర్పాటు చేసిన అధునాతన సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అశ్వారావుపేట ఆసుపత్రిని భవిష్యత్తులో మరింత పెద్దదిగా చేసేందుకు అవసరమైన కృషిచేస్తానన్నారు. ఆసుపత్రిలో ఎటువంటి సదుపాయం కావాలన్నా కల్పించేందుకు పాటుపడతానని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, జడ్పీటీసీ వరలక్ష్మి, దమ్మపేట జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు, సర్పంచులు నార్లపాటి సుమతి, జోత్స్న, నారం రాజశేఖర్, సొసైటీ అధ్యక్షులు సత్యనారాయణ, పుల్లారావు, ఆసుపత్రి సూపరింటెండెంట్ జయలక్ష్మి, నాయకులు మోహనరెడ్డి, వెంకటేశ్వరరావు, ముబారక్, శ్రీను, మోహన్, సంపూర్ణ, రాములు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా ఓటర్లు 20,68,232



ఖమ్మం: ఉమ్మడి జిల్లా తుది ఓటరు జాబితా ఖరారైంది. ఇరుజిల్లాల్లో మొత్తం 20,68,232మంది ఓటర్లుగా నమోదయ్యారు.వీరిలో ఖమ్మం జిల్లాలో 11,53,987మంది, భద్రాద్రి జిల్లాలో 9,14,245 మంది ఉన్నట్లు ఇరుజిల్లాల అధికారులు గురువారం వెల్లడించారు. ఖమ్మం జిల్లా ఓటరు తుది జాబితాను అదనపు కలెక్టర్ ఎన.మధుసూదన విడుదల చేశారు. కలెక్టరేట్‌లో రాజకీయపక్షాలతో సమావేశం నిర్వహించిన ఆయన మట్లాడుతూ..11,53,987మంది ఓటర్లలో 5,62,623 మంది పురుషులు, 5,91,290మంది మహిళలు, 74మంది థర్డ్‌జెండర్, 143మంది ఎనఆర్ఐలు, 680సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు వివరించారు. 2023 ప్రత్యేక ఓటర్లజాబితా సవరణలో 37,193మందిని కొత్త ఓటర్లుగా చేర్చుకున్నామని, 8,027మందిని తొలగించామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాస్, బీజేపీ, బీఆర్ఎస్, బీఎస్పీ, సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, టీడీపీ, వైఎస్ఆర్ నాయకులు జి.విద్యాసాగర్, సీహెచ కృష్ణచైతన్య, ఉపేంద్రసాహు, శింగు నరసింహారావు, ఆర్.ప్రకాష్, హుస్సేన, వడ్డె విజయ్, కృష్ణమోహన పాల్గొన్నారు. భద్రాద్రి జిల్లా ఓటర్ల తుది జాబి తాను కలెక్టర్ అనుదీప్ ప్రకటించారు. జిల్లాలో మొత్తం 9,14,245 మంది ఓటర్లు ఉండగా.. వారిలో4,46,797మంది పురుషులు, 4,67,414 మంది మహిళలు, థర్డ్‌జెండర్స్ 34 మంది ఉన్నారు. ఇక ఎన్నారైలు 42మంది, సర్వీస్ ఓటర్లు729 మంది ఉన్నారు. ఖమ్మం తుది ఓటరు జాబితా ఇదే:నియోజకవర్గం పోలింగ్ కేంద్రాలు పురుష మహిళ థర్డ్‌జెండర్ మొత్తం ఎనఆర్ఐ సర్వీస్ ఓటర్లు-ఖమ్మం 341 14,88,30 159527 46 308403 69 74-పాలేరు 289 108554 1146366 2231965163-మధిర 268 102241 107698 6 209945 35 146-వైరా 252 90809 94024 7 184840 11 196-సత్తుపల్లి 289 112189 115405 9 227603 23 101-మొత్తం 1439 562623591290 74 1153987143 680-భద్రాద్రి జిల్లా నియోజక వర్గాల వారీగా ఓటర్ల వివరాలు-నియోజకవర్గం మొత్తం ఓటర్లు పురుషులు మహిళలు థర్డ్‌జెండర్లు ఎన్ఆర్ఐ సర్వీస్‌ఓటర్లు-పినపాక 1,85,903 91,890 94,01214 202-ఇల్లెందు 2,08,151 1,02,512 1,05,638 1 6 265-కొత్తగూడెం 2,28,056 1,10,697 1,17,38 21 25 160-అశ్వారావుపేట 1,49,322 73,009 76,305 8 6 50-భద్రాచలం 1,42,813 68,689 74,121 3 1 52

# సర్కారు బడికి తొలగనున్న కాసుల కష్టాలు



భద్రాచలం, : ఇకపై సర్కారీ బడులకు విద్యుత్ బిల్లుల కాసుల కష్టాలు తొలగనున్నాయి. ప్రభుత్వ పాఠశాలలో వేల రూపాయలు విద్యుత్ బిల్లుల చెల్లింపులకే ఖర్చు చేస్తుండడం. ఇదే సమయంలో వేల రూపాయల బకాయిలు పెండింగ్ పడటంతో ఇప్పటి వరకు విద్యుత్ సరఫరాలను సైతం ని లిపివేసిన సందర్భాలు ఉన్నాయి. ఈ పరిస్థితులను అధిగమించేందుకు తెలం గాణ రాష్ట్ర పునరుద్ధరణీయ ఇ?ంధన వనరుల అభివృద్ధి సంస్థ (టీఎస్ రెడ్ కో), విద్యాశాఖ సంయుక్తంగా ఉన్నత పాఠశాలలో సౌర కాంతులు వెదజల్లేలా చర్య లు చేపడుతున్నాయి. ఈ క్రమంలో తొలి విడతలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 39 పాఠశాలలు ఎంపిక కాగా ఆ పాఠశాలలో వాటి అవసరాలకు అనుగుణంగా రెండు నుంచి మూడు కిలోవాట్ల సామర్థ్యం కలిగిన సోలార్ ప్లేట్‌లను అమర్చనున్నారు. ఈ నేపథ్యంలో ఈ పాఠశాలలో నెట్‌మీటరింగ్ విధానాన్ని అమలు చేయనున్నారు. జిల్లాలో మన ఊరు-మన బడి కింద భద్రాచలంలోని నన్నపనేని మోహన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కొత్తగూడెంలోని ఆనందఖని, హనుమాన్ నగర్ పాఠశాలలు ఎంపిక అయ్యాయి. వీటిలో తొలి పాఠశాలగా భద్రాచలం జడ్పీ హైస్కూల్‌ను ఎంపిక చేసి ఇప్పటికే సోలార్ ప్యానెల్స్‌ను అమర్చారు. దీని ద్వారా పాఠశాలలో దీపాలు, ఫ్యాన్లు, కంప్యూటర్లు, మోటార్లు నడవటానికి వినియోగించనున్నారు. కిలోవాట్ ఉత్పత్తికి అవసరమయ్యే సామాగ్రి, రక్షణ ఏర్పాటుకు సుమారు రూ. 80వేలు ఖర్చు అవుతుండగా ప్రభుత్వమే భరిస్తుంది. ఉత్పత్తైన అయిన విద్యుత్‌లో అవసరం మేరకు బడిలో వినియోగించుకొని అదనపు విద్యుత్‌ను గ్రిడ్ ద్వారా డిస్కమ్‌కు చేరేలా సాంకేతిక పరంగా చర్యలు తీసుకుంటారు.

## భాజపాతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

రెబ్బెన,: కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డా.కొత్తపల్లి శ్రీనివాస్ అన్నారు. రెబ్బెనలో భాజపా మండల అధ్యక్షుడు గోలెం తిరుపతి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. రానున్న రోజుల్లో తెలంగాణలో భాజపా జెండా ఎగరడం ఖాయమన్నారు. కేంద్రం నిధులతోనే గ్రామాలు అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతున్నట్లు వివరించారు. అంతకుముందు తిర్యాణి మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. భారాస వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు సూచించారు. సమావేశంలో భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కృష్ణకుమారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు అజ్మీరా ఆత్మారాం

# ఆశ్రయం బాగుంది.. ఆరోగ్యం పాడైట్కంది..!

కొత్తగూడెం :రాష్ట్రాల వారీగా ప్రజల సామాజిక ప్రగతికి సంబంధించిన వివరాలను ప్రధానమంత్రికి ఆర్థిక సలహా మండలి సమర్పించింది. ఈ నివేదికలో పోషకాహారం, ప్రాథమిక వైద్య సంరక్షణ, తాగునీరు, పారిశుద్ధ్యం, వ్యక్తిగత భద్రత వంటి అంశాలను పొందుపరిచారు. జాతీయ సగటు వారీగా చూస్తే ఆశ్రయం విభాగంలో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలుముందువరుసలో ఉంటే.. ఆరోగ్యపరంగా వెనుకబడ్డాయి. పోషకాహారం సగానికి పైగా ప్రజలకు అందుబాటులో లేదు. గర్భిణులకు అందుతున్న పౌష్టికాహారం, ప్రసూతి సంరక్షణ, రక్తహీనత ఉన్న మహిళలు, పిల్లలో రక్తహీనత వ్యాప్తి, బరువు తక్కువ చిన్నారులు, పిల్లలకు అందుతున్న ఆహారం, ఆయా కుటుంబ పరిస్థితులతో కుంగిన పిల్లలు, ప్రతి లక్ష జనాభాకు ఆరోగ్య కేంద్రాలు, స్త్రీ, పురుషుల్లో అధిక రక్తం, చక్కెర స్థాయి



లను చేర్చారు.నివాసాల్లో తాగునీటి వసతి, కుళాయి కనెక్షన్లు, మంచిస్థితిలో ఉన్న గృహాలు, స్వచ్ఛమైన ఇంధనంతో పాటు విద్యుత్తు వినియోగం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. వ్యక్తిగత భద్రతలో భాగంగా హత్యలు, హింసాత్మక నేరాలు, సైబర్ క్రైం, పిల్లలపై దాడులు, రోడ్డు ప్రమాదాల్లో మరణాలు, మహిళలపై నేరాలు ఉన్నాయి.

# పప్పు శనగ రైతుకు ధరాఘాతం

అనంతపురం : ప్రతికూల వాతావరణంతో రెండేళ్లుగా పప్పుశనగకు తీవ్ర నష్టం వాటిల్లుతోంది. అధిక వర్షాలతో పంట చేతికి అందలేదు. ఈ ఏడాది వాతావరణం అనుకూలించడంతో ఆశించిన పంట దిగుబడి వచ్చింది. ఓ వైపు ఆనందం.. మరోవైపు గిట్టుబాటు ధర దక్కక రైతులు దిగాలు చెందుతున్నారు. ఈక్రమంలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించలేదు. స్థానికంగా మార్కెట్ సదుపాయం లేకపోవడంతో రైతులు దళారులను ఆశ్రయించాల్సి వస్తోంది. బహిరంగ విపణిలో వ్యాపారులు ధరను అమాంతం తగ్గించేస్తున్నారు. రోజుకు రూ.100 చొప్పున ధర తగ్గిపోతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అనంతపురం జిల్లాలో 1.90 లక్షల ఎకరాలు, శ్రీసత్యసాయి జిల్లాలో 100 ఎకరాల్లో పంట సాగు చేశారు. ప్రధానంగా ఉరవకొండ, తాడిపత్రి నియోజకవర్గాల పరిధిలో అత్యధికంగా పంట సాగైంది. ఇరు జిల్లాల్లో ఎకరాకు 5 క్వింటాళ్ల చొప్పున మొత్తం 9.5 లక్షల క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా. ఇప్పటికే 70 శాతం మేర పంట కోతలు పూర్తయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలు రూ.5350 మద్దతు ధర ప్రకటించింది. ఆర్బీకేల ద్వారా కొనాల్సి ఉండగా.. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇంకా మొదలుపెట్టలేదు. ఈ నేపథ్యంలో పంటను రోజుల తరబడి నిల్వ ఉంచుకునే పరిస్థితి లేని రైతులు వ్యాపారులకు అమ్ముకుంటున్నారు. ప్రస్తుతం క్వింటాలు గరిష్ఠంగా రూ.4500 వరకు చెల్లిస్తున్నారు. దీంతో క్వింటాలు రూ.800 చొప్పున అంటే ఎకరాకు రూ.4 వేల దాకా నష్టపోతున్నారు. పెట్టుబడి ఖర్చు కూడా చేతి అందని దయనీయ పరిస్థితి నెలకొంది. తెదేపా ప్రభుత్వ హయాంలో రైతులు తమ ఉత్పత్తుల్ని నిల్వ చేసుకోవడం కోసం రైతుబంధు పథకాన్ని అమలు చేశారు. ఆరు నెలల పాటు పంటను గోదాముల్లో నిల్వ ఉంచే అవకాశం కల్పిస్తూ.. ఉత్పత్తి విలువలో 80 శాతం వరకు రుణం ఇచ్చేవారు. దీంతో రైతులకు తాత్కాలికంగా



డబ్బులు అందడంతో పాటు ధర పెరిగినప్పుడు పంటను అమ్ముకునే వెసులుబాటు ఉండేది. వైకాపా అధికారంలోకి వచ్చాక రైతుబంధు పథకం నిర్వీర్యమైపోయింది. సరిహద్దు రాష్ట్రం కర్ణాటకలోని మైసూరు, బెంగళూరు, చిత్రదుర్గం, టిప్టూరు తదితర ప్రాంతాల్లో పంటకు గిరాకీ ఉన్నా రవాణా ఛార్జీల భారం భరించలేక స్థానికంగానే విక్రయిస్తున్నారు. మరోవైపు రెండేళ్ల కిందట ప్రభుత్వం కొనుగోలు చేసిన పంటకు సంబంధించిన బిల్లులు 6 నెలల వరకు చేతికందలేదు. జిల్లాలో 50 శాతం మంది రైతులు ఇప్పటికే పంటను వ్యాపారులకు విక్రయించేశారు. త్వరలోనే ఆర్బీకేల్లో పప్పుశనగ కొనుగోళ్లు ప్రారంభిస్తామని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. ఈ-పంట నమోదు చేసుకున్న రైతులకే రిజిస్ట్రేషన్ అవకాశం కల్పించనున్నారు. జిల్లాలో పప్పుశనగకు సంబంధించి ఈ-పంట నమోదు పూర్తి చేయలేదు. ఉరవకొండ డివిజన్ పరిధిలో లక్ష ఎకరాల్లో పంట సాగు చేయగా.. ఇప్పటివరకు సగం మంది రైతులవే నమోదు చేశారు. మిగిలిన వారి పరిస్థితి ఏంటనేది ప్రశ్నార్థకంగా మారింది.

## ఎర్రమట్టి అక్రమంగా తరలింపు



చెన్నేకొత్తపల్లి: చెన్నేకొత్తపల్లి తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో కొందరు ఎర్రమట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తున్నారు. మట్టి తరలింపు ప్రాంతానికి వెళ్లగా మట్టి తవ్వుతున్న పొక్లెయిన్ వేగంగా అక్కడి నుంచి వెళ్లిపోయింది. రోజూ ఆరేడు ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్‌లో 10 నుంచి 15 ట్రిప్పుల వరకు మట్టిని తరలిస్తున్నారు. ఇలా 70 నుంచి 100 ట్రాక్టర్ల మట్టి తరలిపోతోంది. డిమాండ్‌ను బట్టి ట్రాక్టరు మట్టి రూ.700 నుంచి రూ. 1000 వరకు విక్రయిస్తున్నారు. తహసీల్దార్ కార్యాలయానికి కూతవేటు దూరంలో తవ్వకాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. విషయాన్ని తహసీల్దార్ సుబ్బలక్ష్మి దృష్టికి తీసుకెళ్లగా అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## తాగునీటికి రోడ్డెక్కిన ప్రజలు



రాయదుర్గం: పట్టణంలోని వాల్మీకినగర్ ప్రజలు తాగునీటి సమస్య పరిష్కరించాలని కోరుతూ రాయదుర్గం- బళ్ళారి రోడ్డుపై బైఠాయించారు. వాహనాల రాకపోకలకు అంతరాయం కలగడంతో రాయదుర్గం ఎస్ఐ సుమన్ ఆందోళనకారులకు నచ్చచెప్పి మున్సిపల్ కార్యాలయానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ వాల్మీకినగర్ కొండకింద ప్రాంతంలో 300 మంది వరకు నివాసం ఉంటున్నామని, అక్కడ మినీట్యాంకులు కట్టినా పైపులైన్ కనెక్షన్ ఇవ్వలేదన్నారు. మున్సిపల్ అధికారులు రోజుకు రెండు ట్యాంకర్లు పంపుతున్నా ఏమాత్రం సరిపోవడం లేదు. వ్యవసాయతోటలు, ఉప్పునీటి బోర్ల నుంచి తెచ్చుకుంటున్నామని దుర్గయ్య, గోపి తదితరులు ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కమిషనర్ దివాకర్‌రెడ్డి హామీ ఇవ్వడంతో శాంతించారు.

## విదేశీ విద్యకు పేద విద్యార్థులను దూరం చేసే కుట్ర

**- తెదేపా శ్రేణుల ఆందోళన**



పుట్టపర్తి,:ఆంక్షలు పెట్టి విదేశీ విద్యను పేద విద్యార్థులకు దక్కకుండా వైకాపా ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెదేపా శ్రేణులు ఆందోళనకు దిగాయి. అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాల్లోని పలు ప్రాంతాల్లో తెదేపా అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహాలు, తహసీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అంబేడ్కర్ పేరుతో ఉన్న విదేశీ విద్య పథకాన్ని ముఖ్యమంత్రి తన పేరు మీద మార్చుకొని అవమానించడమే కాకుండా పేద విద్యార్థులకు మోసం చేశారని ధ్వజమెత్తారు. ఈనెలలో విదేశీ విద్య పథకాన్ని అనంతపురం జిల్లాలో ఇద్దరు, పుట్టపర్తిలో ముగ్గురికే వర్తింపుజేశారని వాపోయారు. ఎస్సీలకు అన్యాయం చేశారంటూ కదిరిలో ఎస్సీ సంఘాల ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అనంతపురం, కదిరి, కుందుర్పి, చిలమత్తూరు, గుంతకల్లు, రాయదుర్గం, తాడిపత్రి, తదితర ప్రాంతాల్లో నిరసనలు తెలిపారు. అనంతపురంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద తెదేపా బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఆవుల కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల కడుపు కొట్టిన ముఖ్యమంత్రికి ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తెదేపా హయాంలో 4923 మందికి రూ.364.98 కోట్లు ఇస్తే వైకాపా అధికారంలోకి వచ్చాక 213మందికి కేవలం రూ.19కోట్లు ఇచ్చారన్నారు. తెదేపా బీసీసెల్ జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మీ నరసింహులు, గాండ్ల సాధికారత రాష్ట్ర కన్వీనరు విశాలాక్షి, ఈడిగ సాధికారత నాయకులు గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభానికి ముందే బీటలు వారిన జిజిజిహెచ్ భవనం

కర్నూలు : కొన్నేళ్లపాటు చెక్కు చెదరకుండా ఉండాల్సిన నిర్మాణ పనులు ప్రారంభం కాకముందే కూలిపోతున్నాయని, దీనికి బాధ్యులపైన వారిపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశారు డిమాండ్ చేశారు. కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో రూ.10 కోట్ల వ్యయంతో నిర్మిస్తోన్న సెంట్రల్ ల్యాబ్ భవన నిర్మాణాన్ని సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా గౌస్ దేశారు మాట్లాడుతూ.. ఈ నెలాఖరులోపు ల్యాబ్ భవన నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని, భవనం ప్రారంభం కాకముందే గోడలు బీటలు వారా యని తెలిపారు. ఈ భవన నిర్మాణం చేసిన కాంట్రాక్టర్లు, పనులను పర్యవేక్షిస్తోన్న ఇంజనీర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీటలు వారిన గోడలను పునరుద్ధరించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రారంభం కాకముందే ఈ రకంగా గోడలు బీటలు వారడం దారుణమని తెలిపారు. భవన నిర్మాణంలో ఎక్కడా నాణ్యత పాటించలేదని, క్యూరింగ్ సరిగా లేదని అన్నారు. ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఏం చేస్తోందని ప్రశ్నిం చారు. కాంట్రాక్టర్లు, అధికారులు, అభివద్ధి కమిటీ కుమ్మక్కై ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. ఈ బిల్డింగ్ నిర్మాణంపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

# మున్సిపల్ చిట్టా.. వివాదాల పుట్ట



నిర్మల్: 2021 డిసెంబరులో మున్సిపల్‌లో పీహెచ్ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ అయ్యింది. చాలామందికి కాల్‌లెటర్లు పంపించారు. నామమాత్రంగా ముఖాముఖి, ధ్రువపత్రాల పరిశీలన చేపట్టిన అధికారులు తాము ముందుగానే ఎంపికచేసిన 44 మందికి ఉద్యోగాలు కట్టబెట్టారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇందులో బల్దియాకు చెందిన కీలకనేత కుటుంబసభ్యులు సహా అధికార పార్టీ నేతల బంధువులకు ప్రాధాన్యం కల్పించడం గమనార్హం. పలు పార్టీలు, ఇతర ఉద్యోగార్థుల ఆధ్వర్యంలో ఆందోళనలు జరిగాయి. విషయం తీవ్రమవడంతో విచారణ జరిపిస్తానని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి, జిల్లా పాలనాధికారి ముషారఫ్ అలీ ఫారుఖీ హామీ ఇచ్చారు. వరుస ఆందోళనలు, వివాదాల నడుమ ఉద్యోగ నియామక ప్రక్రియను గత సంవత్సరం జులై 15నే రద్దు చేసినట్లు పాలనాధికారి ప్రకటించి, మున్సిపల్ కార్యాలయంలో నవంబరులో ఉత్తర్వులను ప్రదర్శించారు. పాత తేదీతో నోటీసులు ఏర్పాటుచేయడంపై స్థానికంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. గత నవంబరులో ఆదిలాబాద్‌లో జరిగిన డిపార్ట్‌మెంటల్ పరీక్షకు నిర్మల్ మున్సిపల్‌లో పనిచేస్తున్న 14 మంది హాజరైనట్లు తెలుస్తోంది. వీటి ఫలితాలు ఇటీవల విడుదలయ్యాయి. ఇందులో 13 మంది ఫెయిలవ్వగా, ఒకరు పాసైనట్లుగా సమాచారం. ఆయాశాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు మాత్రమే డిపార్ట్‌మెంటల్ పరీక్షలు రాసే అవకాశం ఉంటుంది. నిర్మల్ బల్దియా పరిధిలో పరీక్షకు హాజరైనవారిలో పొరుగుసేవల సిబ్బంది ఉన్నట్లు తెలుస్తోంది. వీరంతా గతంలో జరిగిన పీహెచ్ ఉద్యోగాల భర్తీలో స్థానం దక్కించుకున్నవారని, ఆ ఉద్యోగ నియామక ప్రక్రియనే రద్దుచేశాక వీరు పరీక్షకు ఎలా హాజరయ్యారనేది సందేహాస్పదం. ఉద్యోగుల ఐడీ లేకుండా పరీక్ష రాసే అవకాశం లేదు. అయినా.. వీరు పరీక్ష రాయగలిగారంటే ఉద్యోగులకు ఐడీలు ఇచ్చారా, ఇస్తే ఎలా ఇచ్చారు? నియామక ప్రక్రియను రద్దుచేసిన అధికారులు ఇప్పుడు పరీక్ష పాసైన వారిని ఏం చేస్తారు లాంటి ప్రశ్నలు స్థానికులను అయోమయానికి గురిచేస్తున్నాయి. వివాదం సద్దుమణిగితే తిరిగి నియామకం చేపట్టాలని భావించారో ఏమో.. మొత్తానికి ఆందోళనల సమయంలో ఉద్యోగాల భర్తీ ఇంకా పూర్తి కాలేదని, ఎవరూ ఆదుర్దా చెందవద్దంటూ బల్దియా నాయకులు, అధికారులు అందరినీ మభ్యపెట్టేందుకు ప్రయత్నించారు. ఖజానాశాఖ నుంచి అప్పటికే ఐడీలు కేటాయించిన విషయమూ నిర్ధరణ చేయలేదు. కానీ.. ఇప్పుడు నియామక ప్రక్రియ రద్దు కన్నా ముందే ఐడీలు కేటాయించామని పేర్కొంటుండటం గమనార్హం. నియామక ప్రక్రియ రద్దు చేస్తున్నట్లు పాలనాధికారి ప్రకటించిన నోటిఫికేషన్ కన్నా ముందే ఐడీలు కేటాయించడంతో వారంతా డిపార్ట్‌మెంటల్ టెస్ట్‌కు దరఖాస్తు చేసి పరీక్షకు హాజరయ్యారు. ఈ ఐడీలను రద్దుచేయాలని ఇప్పటికే ఖజానాశాఖ అధికారులకు సూచించాం. ఉన్నతాధికారులకు సైతం ఇదే విషయమై సమాచారం అందించాం. అప్పటి నియామకంలో ఉద్యోగాలు పొందినవారికి కేటాయించిన ఐడీలన్నీ రద్దవుతాయి. దీనివల్ల పరీక్ష రాసినవారికి, పాసైనవారికి ఎలాంటి ప్రయోజనం కలగదు.

# పరిశ్రమ వ్యర్థాలు.. కలుషితమవుతున్న పొలాలు

పరిగి,: శ్రీసత్యసాయి జిల్లా పరిగి మండల పరిధిలోని విట్టాపల్లి గ్రామంలోని ఓ ప్రైవేట్ ఆయిల్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే వ్యర్థాలను నిర్వాహకులు రైతుల పొలాల్లో పారబోస్తున్నారు. వ్యర్థాల్లోని హానికర రసాయనాలు భూమిలో ఇంకిపోయి పొలాలు సారాన్ని కోల్పోతున్నాయి. నీటి కుంటల్లోకి వ్యర్థాలు చేరి కలుషితమవుతున్నాయి. ఆ నీటిని తాగి మూగజీవాలు రోగాలబారిన పడుతున్నాయి. ఆయిల్ ఫ్యాక్టరీలో ముడిసరకును బాయిలర్లలో వేసి కట్టెల సాయంతో కాలుస్తున్నారు. పొగ, దుమ్ము సమీప పొలాల్లోని మామిడి, మల్బరీ తోటలపై పడుతుండటంతో దిగుబడులు తగ్గి ఆర్థికంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. విట్టాపల్లి నుంచి పరిగి, హిందూపురం వెళ్లాలంటే పరిశ్రమ ముందునుంచే వెళ్లాలి. పరిశ్రమ ఆవరణలోని రహదారిపైనే పెద్దఎత్తున వ్యర్థాలు పేరుకుపోయి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ కారణంగా వర్షాకాలంలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు సంభవించిన ఘటనలు కోకొల్లలు. పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను రైతుల పొలాల్లోనే కాకుండా పరిగి నుంచి రొద్దం వెళ్లే రహదారికి రెండు వైపులా వేస్తున్నారు. మండల పరిధిలోని చిన్నపల్లి, మూడిండ్లపల్లి, విట్టాపల్లి గ్రామాల పరిసరాల్లో ఎక్కడపడితే అక్కడ ఉన్న వ్యర్థాలు పారేయడంతో భూగర్భ జలాలు కలుషితమవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.



వ్యర్థాల నుంచి వచ్చే దుమ్ము కారణంగా ఆయా గ్రామాల్లోని ప్రజలకు ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. పరిశ్రమ నుంచి వచ్చే వ్యర్థాలను రైతుల పొలాల్లో కాకుండా దూరంగా నిర్మానుష ప్రాంతాలకు తరలించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై తహసీల్దార్ సౌజన్యలక్ష్మిని వివరణ కోరగా ఇలా వేయడం తప్పు. ఫ్యాక్టరీ యజమానులతో మాట్లాడి వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ వేయకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ఇసుక రీచ్‌ను బంద్ చేసే వరకు వదిలే ప్రసక్తే లేదన్న జేసీ



అనంతపురం: జిల్లాలోని పెద్దపప్పూరు మండలం పరిధిలోని పెన్నా నదిలో ఇసుక రీచ్‌కు వ్యతిరేకంగా తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ ఆందోళనకు దిగారు. మైనింగ్ నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ నేతలు వేల టిప్పర్లు ఇసుక తరలిస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇసుక యదేచ్ఛగా రాత్రి పగలు తరలిస్తున్నా జిల్లా కలెక్టర్ గాని, మైనింగ్ అధికారులు కానీ పట్టించుకోవడం లేదంటూ మండిపడ్డారు. పెద్దపప్పూరులో ఇసుకరీచ్‌ను బంద్ చేసే వరకు వదిలే ప్రసక్తి లేదని జేసీ ప్రభాకర్ హెచ్చరించారు. అధికారులు నిబంధనలు పాటించకుండా వైసీపీ నేతలకు కాసులు వర్షం కురిపించేలాగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఆందోళనలో భాగంగా ఇసుక రీచ్ నుంచి బయటికి వస్తున్న లారీలు, టిప్పర్లను అడ్డుకున్న జేసీ అడ్డుకున్నారు. ఇసుక తరలింపుకు సంబంధించిన అనుమతులు చూపే వరకు ఇక్కడ నుంచి కదిలేది లేదంటూ రోడ్డుపై కూర్చుని నిరసన చేపట్టారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఇసుక రీచ్ వద్దకు చేరుకున్నారు. జేసీ ప్రభాకర్‌ను అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు యత్నిస్తున్నారు. దీంతో అక్కడ ఉద్రిక్తత చోటు చేసుకుంది. కాగా... తాడిపత్రి నియోజవర్గంలోని పెన్నా నది నుంచి వైసీపీ నేతల ఇసుక తరలింపు యదేచ్ఛగా కొనసాగుతోంది.

రోజుకు వందకు పైగా లారీలో ఇసుకను తరలిస్తూ అధికార పార్టీ నేతలు జేబులు నింపుకుంటున్నారు. వైసీపీలోకి ఓ కీలక నేత అండతోనే ఇసుక దోపిడీ దారులు మరింత రెచ్చిపోతూ ఇసుకను తరలిస్తున్నారు. ఇంత జరుగుతున్నప్పటికీ అధికారులు చూసీ చూడనట్లుగా వ్యవహరించడంతో సర్వత్రా విమ ర్శలు తావిస్తోంది. అధికారుల నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే దోపిడీ దారు లు ఇసుకను దోచుకుంటున్నారు. పెద్దాపప్పూరు మండలం ధర్మపురం గ్రామ పరిధిలోని పెన్నా నదిలో సర్వే నెంబర్ 1లోని నాలుగు ఎకరాలలో ఇసుకను తవ్వుకునేందుకు మైనింగ్ అధికారులు అనుమతులిచ్చారు

## బస్సులు సకాలంలో నడిపి సంస్థ అభివృద్ధికి పాటుపడాలి



ఆదోని:సకాలంలో బస్సులు నడిపి ప్రయాణికుల మెప్పు పొందేలా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి సూచించారు. ఆదోని ఆర్‌టిసి బస్టాండ్‌లో బస్ సర్వీస్‌ను డిపో మేనేజర్ మహమ్మద్ రఫీక్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో బస్సులునడిపి సంస్థ పురోగతికి ఉద్యోగులు కృషి చేయాలన్నారు. నష్టాల్లో ఉన్న ఆర్‌టిసిని ప్రభుత్వంలోకి విలీనం చేసి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వారికి అండగా నిలిచారని తెలిపారు. గతంలో సకాలంలో జీతాలు రాని పరిస్థితి ఉండేదని చెప్పారు. ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం వల్ల సకాలంలో జీతాలు చెల్లిస్తూ వారి సమస్యలు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ప్రయాణికులు ఇబ్బందులకు గురికాకుండా సకాలంలో బస్సులు నడిపి సంస్థ అభివృద్ధికి దోహదపడేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. డిపో మేనేజర్ మహ్మద్ రఫీక్ మాట్లాడుతూ... ప్రతి అరగంటకోసారి కర్నూలుకు బస్సు నడుపుతున్నామన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన బస్సు సర్వీసు ఫోర్ సింగిల్ కర్నూలుకు నడుపుతామని తెలిపారు. ఉద్యోగులను సమన్వయం చేసుకుని ప్రయాణికులకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తూ గమ్యం చేరుస్తున్నామని చెప్పారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి వరం



మంత్రాలయం:ముఖ్యమంత్రి సహాయ నిధి చికిత్స చేయించుకున్న పేదలకు ప్రభుత్వం అందించే చేయూత అని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే స్వగ్రామమైన రాంపురంలో బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని సుంకేశ్వరి గ్రామానికి చెందిన సోమిరెడ్డి గారి నర్సిరెడ్డి, రచ్చుమర్రి గ్రామానికి చెందిన కోసిగి సుజాతమ్మ కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొంది ఇంటికి చేరుకున్నారు. ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి ద్వారా ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకోగా నర్సిరెడ్డికి రూ.2.30 లక్షలు, సుజాతమ్మ రూ.17 వేలు మంజూరయ్యాయి. ఈ చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధితులకు అందజేశారు. బాధితులు ఎమ్మెల్యేకు శాలువా, పూలమాల వేసి కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచి ముక్కరన్న నాయకులు రఘునాథ్ రెడ్డి, ఆంజినేయ్య, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, అయ్యప్ప పాల్గొన్నారు.


## సచివాలయంలో సబ్ కలెక్టర్ తనిఖీలు



ఆదోని:మండలంలోని మండగిరి-2 గ్రామ సచివాలయాన్ని ఆదోని సబ్ కలెక్టర్అభిషేక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని తెలిపారు. సచివాలయ సర్వీసులు పెండింగ్‌లో ఉండకూడదన్నారు. అనంతరం సబ్ కలెక్టర్ మూవ్‌మెంట్ రిజిస్టర్, పలు రికార్డులను పరిశీలించారు. పరిపాలన అధికారి గోవింద్ సింగ్ ఎంపిడిఒ గీత వాణి పాల్గొన్నారు.

## వైభవంగా పెద్దమ్మతల్లి ఊరు దేవర

ఆత్మకూరు తోపుదుర్తి గ్రామంలో పెద్దమ్మ తల్లి ఊరుదేవర అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన భారీ విందుకు ప్రజా ప్రతినిధులు, అధికారులు, అనధికారులు, వైసిపి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చారు. వేలాది మంది తరలి రావడంతో తోపుదుర్తి గ్రామం జనసంద్రమైంది. ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి, తోపుదుర్తి ఆత్మరామిరెడ్డి, తోపుదుర్తి రాజశేఖర్ రెడ్డి, తోపుదుర్తి చంద్రశేఖర్ రెడ్డి, ఇతర కుటుంబ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. వచ్చిన ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించారు. వేల సంఖ్యలో కార్లు, జీపులు, బైకులు వచ్చినా ఎక్కడికక్కడే పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. మంత్రి ఉషశ్రీ చరణ్, ఎమ్మెల్యేలు అనంత వెంక టరామిరెడ్డి, శంకరనారాయణ, శ్రీధర్ రెడ్డి, సిద్ధారెడ్డి, పెద్దారెడ్డి, గుంతకల్ వెంకటరామిరెడ్డి, మడకశిర తిప్పేస్వామి, ఎమ్మెల్సీలు ఇక్బాల్, శివరామిరెడ్డి, ఎస్పీ పక్కీరప్ప, వైసిపి అనంతపురం జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, జెడ్‌పి చైర్మన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# తెరపైకి శివారు కాలనీల అభివృద్ధి

కరీంనగర్ :భగత్‌నగర్ విఘ్నేశ్వరకాలనీ రోడ్డు నెం.3లో నాలుగేళ్ల కిందట రోడ్డు పనులు చేస్తామంటూ తవ్వి వదిలేశారు. తీరా పనులు చేయకపోగా కాలనీవాసులే ఎవరికీ వారు మొరం పోసుకొని రాకపోకలు సాగిస్తున్నారు. దుమ్మూ, ధూళితో ఇబ్బందులు పడుతుండగా కనీసం ఇప్పుడైనా పూర్తి చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. గత నాలుగైదు ఏళ్లుగా నిధులు మంజూరు కావడంలేదనే సాకుగా చూపించి ప్రారంభించకుండా వదిలేసిన అభివృద్ధి పనులకు మోక్షం కలగనుంది. టెండర్లు దక్కించుకొని పాత ధరలతో గిట్టుబాటు కాదనే కారణాలతో మొండికేసిన వాటిని రద్దు చేసి తాజాగా మళ్లీ టెండర్లు పిలవాలని నిర్ణయించారు. కరీంనగర్ నగర పాలక సంస్థకు ముఖ్యమంత్రి హామీతో కనీస సౌకర్యాలు కల్పించుకోవడానికి ప్రత్యేక నిధులు కేటాయించారు. మొత్తం మూడు విడతలుగా రూ.347.23 కోట్లు నగరానికి మంజూరయ్యాయి. మొదటి విడత మార్చి 2017లో రూ.100 కోట్లు, రెండో విడత డిసెంబరు 2017లో రూ.147.23 కోట్లు, సెప్టెంబరు 2018లో మూడో విడతలో రూ.100 కోట్లు కేటాయించారు. ఆ సమయంలో ఎక్కడ చూసినా అభివృద్ధి పనులే కనిపించ ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో రెండున్నర ఏళ్లు ఎక్కడ చూసినా అభివృద్ధి పనులే కనిపించాయి. అత్యధిక ప్రాంతాల్లో సీసీ, తారు రోడ్లు, మురుగునీటి కాల్వలు, లింకు రోడ్లు, సీసీ కెమెరాలు, తాగునీటి పైపులైన్లు, సామాజిక భవన నిర్మాణాలు, శ్మశానవాటికల అభివృద్ధి, కూడళ్ల సుందరీకరణ, పార్కుల పనులు వంటివి చేపట్టారు. ఆ సమయంలో ఏళ్ల తరబడి నలుగుతున్న సమస్యలు కూడా పరిష్కారమయ్యాయి. అప్పుడూ చేపట్టిన పనులతో కొన్ని ప్రాంతాల రూపురేఖలే మారిపోయాయి. మూడు విడతలుగా మంజూరైన అభివృద్ధి పనుల్లో అత్యధిక శాతం పూర్తి చేయగా అందులో కొన్నింటిని ప్రారంభించకుండా వదిలేశారు. ముందు చేపట్టిన వాటికి బిల్లులు సకాలంలో రాకపోవడంతో



టెండర్లు దక్కించుకున్న వారు సైతం మొదలు పెట్టలేదు. ప్రారంభించిన చోట రోడ్లు, కాల్వలు తవ్వి పూర్తి చేయకుండా ఏళ్లుగా వదిలేశారు. సీఎంఏ నిధుల కింద టెండర్లు దక్కించుకొని అభివృద్ధి పనులు చేయకుండా వదిలేసిన వాటిని రద్దు చేయాలని నిర్ణయించారు. పాత ధరలతో టెండర్లు పిలవడంతో గుత్తేదారులు సైతం ఆసక్తి చూపడం లేదంటున్నారు. అయితే పలుచోట్ల స్మార్ట్‌సిటీ, ఇతర నిధులతో అందుల్లోని సగం మేర పూర్తయ్యాయి. మిగతా కొన్ని పెండింగ్ పనులతోపాటు కొత్తగా శివారు కాలనీలను ఇందుల్లో పిలిచే ఆలోచనలో ఉన్నారు. రూ.347.23 కోట్లలో రూ.109కోట్లు మిగిలినట్లు సమాచారం. కొత్త ఎస్ఆర్ఆర్ ధరల ఆధారంగావీటికి టెండర్లు పిలిచి పూర్తి చేయాలని భావిస్తున్నారు. సీఎంఏ నిధుల కింద టెండర్లు దక్కించుకొని అసంపూర్తిగా చేపట్టిన అభివృద్ధి పనులను ఇందులో పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరముంది.

# నత్తనడకన భూసేకరణ ప్రక్రియ


## రూ.280 కోట్లు మంజూరైతేనే ప్రధాన కాలువ పనులు ముందుకు..

ఖమ్మ:ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల్లో సుమారు 7 లక్షల ఎకరాల బీడు భూములకు సాగు నీరందించే సీతారామ ప్రాజెక్టులో ప్రధానమైన పాలేరు లింకు కాలువ తవ్వకానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. టెండర్ల ప్రక్రియ ముగించి గుత్తేదారులను ఖరారు చేసి రెండేళ్లు దాటినా కాలువ తవ్వకం పనులు పూర్తిస్థాయిలో మొదలుకాలేదు. సేకరించిన భూమికి సంబంధించి రైతులకు పరిహారం చెల్లించేందుకు మూడేళ్లగా నిధులు విడుదల కావటం లేదు. రైతుబంధు డబ్బులూ రాకపోవటంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. నష్ట పరిహారం ఇప్పించాలంటూ ఇటీవల ఖమ్మంలోని నీటిపారుదల శాఖ సీఈ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. తాజాగా అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో సీతారామా ప్రాజెక్టుకు అరకొరగా నిధులు కేటాయించారు. దీంతో ఈ ఏడాదీ రైతులకు పరిహారం సొమ్ము పంపిణీ అనుమానంగా మారింది. పరిహారం చెల్లించకుండా ఆ భూముల్లో కాలువ తవ్వకం పనులు చేపట్టలేని పరిస్థితి నెలకొంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలో గోదావరి నుంచి నీటిని ఎత్తిపోసేందుకు ప్రధాన కాలువ తవ్వకం పనులు చేపట్టారు. అశ్వాపురం, బూర్గంపాడు, పాల్వంచ, ముల్కలపల్లి, దమ్మపేట, సత్తుపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ, జూలూరుపాడు మండలం వరకు ప్రధాన కాలువ తవ్వకం నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. జూలూరుపాడు మండలం పాపకొల్లు నుంచి పాలేరు లింకు కాలువ మొదలవుతుంది. ఏన్కూరు, కామేపల్లి, సింగరేణి మండలం మీదుగా మహబూబాబాద్ జిల్లాలోకి



ప్రవేశిస్తుంది. గార్ల, బయ్యారం, డోర్నకల్ మండలాల గుండా మళ్లీ ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలోకి వస్తుంది. దీన్ని కూసుమంచి మండలం పాలేరు రిజర్వాయర్‌కు అనుసంధానిస్తారు. ప్రధాన కాలువ తవ్వకానికి ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో 2605.46 ఎకరాల పట్టా భూములు సేకరించాల్సి ఉంది. ఇందులో 2416.22 ఎకరాల భూమి సేకరణ ప్రక్రియ పూర్తి చేసి అవార్డు పాస్ చేశారు. ఇందులో కేవలం 757.43 ఎకరాలకు మాత్రమే రైతులకు రూ.124.41 కోట్లు పరిహారం చెల్లించారు. అవార్డు జారీ చేసిన భూమికి ఇంకా రూ.251.79 కోట్లు రైతులకు చెల్లించి, భూమి స్వాధీనపరచుకొని గుత్తేదారులకు అప్పగిస్తే పనులు ప్రారంభిస్తారు. ఇప్పటి వరకు పరిహారం చెల్లించి స్వాధీనం చేసుకున్న భూమి ఒక ప్రాంతంలో లేదు. అక్కడక్కడ ఉన్నందున క్రమ పద్ధతిలో పనులు చేయలేకపోతున్నారు. పాలేరు లింకు కాలువ తవ్వకం పనులు 4 ప్యాకేజీలుగా విభజించి టెండర్లు నిర్వహించి, గుత్తేదారులను ఖరారు చేశారు. అయినా భూసేకరణ ప్రక్రియ పూర్తి కానందున పనులు అక్కడక్కడా చేపట్టారు. పూర్తిస్థాయి భూసేకరణకు ఇంకా రూ.280 కోట్లు కావాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు.

# పుష్కర వేడుక.. ఏర్పాట్లు ఘనంగా..



భద్రాచలం : భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో మార్చి 22 నుంచి ఏప్రిల్ 5 వరకు శ్రీరామనవమి- పుష్కర సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవాలు నిర్వహించనున్నారు. ఏర్పాట్లకు రూ.2.50 కోట్లకు పైగా వెచ్చించే అవకాశముంది. ఇప్పటికే కొన్ని ముఖ్యమైన పనులకు రూ.1.50 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. తిరుమల తిరుపతి దేవస్థానం తరఫున ఇక్కడ రూ.4.70 కోట్లతో కుటీరం నిర్మించారు. ఇందులో 32 గదులతో పాటు ఓ ఫంక్షన్ హాల్ ఉంది. శ్రీరామనవమికి ముందే దీన్ని తితిదే నుంచి స్వాధీనపరచుకోవాలని ఆలయాధికారులు భావిస్తున్నారు. కుటీరంలో 32 ఏసీలు అమర్చనున్నారు. ఈ పండగకు ముఖ్యమంత్రి ముత్యాల తలంబ్రాలు, పట్టువస్త్రాలు తీసుకొచ్చే సంప్రదాయం కొనసాగుతోంది. సీఎంకు కేటాయించే సెక్టార్‌లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులు నిర్ణయించారు. ఉక్కపోత సమస్య ఉత్పన్నం కాకుండా 50 టన్నుల సామర్థ్యం కలిగిన ఏసీని ఉపయోగించాలని తీర్మానించారు. 20 వేల మంది టిక్కెట్ల ద్వారా ప్రవేశం పొందనుండగా 15 వేల మందికి ఉచిత గ్యాలరీ ఉంది. వీరికి తాగునీటి ప్యాకెట్లతో పాటు 70 కూలర్లు, 250 ఫ్యాన్లను అధికారులు అందుబాటులో ఉంచనున్నారు. సెక్టార్‌లో దూరంగా కూర్చున్న వారికి దేవుడి పూజ కనిపించేందుకు ఇంతకుముందు మండపంలో టీవీలు అమర్చేవారు. ఈసారి వీటి స్థానంలో 35 ఎల్ఈడీ తెరలు ఉపయోగించనున్నారు. నేలపై పచ్చిగడ్డిని పెంచడంతో పాటు అన్ని దారుల్లో కార్పెట్లు పరచనున్నారు. 35 సీసీ కెమెరాలను కల్యాణ మండపం వద్ద బిగించాలని యోచిస్తున్నారు. కల్యాణ మండపం గోపురంతో పాటు లిఫ్ట్‌కు పంచ రంగులు అద్దనున్నారు. దుమ్ముగూడెం మండలం పర్ణశాల రామాలయంలో సౌకర్యాలు కల్పించనున్నారు. శిల్ప కళా విగ్రహాలకు రంగులద్దుతారు. విద్యుద్దీపాలు, పుష్పాలంకరణకు రూ.20 లక్షలకు పైగా కేటాయించారు. చలువ పందిరి నిర్మాణాలతో పాటు క్యూలైన్ల ఏర్పాటుకు ప్రాధాన్యమివ్వనున్నారు. 15 చోట్ల ప్రసాదాలు, 60 చోట్ల తలంబ్రాల పంపిణీకి కౌంటర్లు ఏర్పాటు చేయనున్నారు. రెండుచోట్ల తాత్కాలిక యాగశాలలు నిర్మిస్తారు. మరమ్మతులకు గురైన కాటేజీలను బాగుచేయించడంతో పాటు అన్నదాన సత్రానికి అదనపు సొబగులు దిద్దాలని ప్రతిపాదించారు. మణుగూరు క్రాస్‌రోడ్డు, బూర్గంపాడు క్రాస్‌రోడ్డు, బంజర క్రాస్‌రోడ్డు, భద్రాచలం గోదావరి వంతెన, కరకట్ట, చర్లరోడ్డు, కూనవరంరోడ్డు, సూపర్ బజార్, స్టేడియం, పర్ణశాల వద్ద స్వాగత ద్వారాలు ఏర్పాటుచేసి భక్తులను ఆహ్వానించాలని నిర్ణయించారు. గోడపత్రికలు, ఆహ్వాన పత్రికలు ముద్రించాల్సి ఉంది.

# వసతుల కరవు.. వెతలకు నెలవు



జహీరాబాద్, ఝరాసంగం: ఉమ్మడి జిల్లాలో ప్రసిద్ధి గాంచిన శైవక్షేత్రం.. రెండు తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భారీగా భక్తులు తరలివస్తుంటారు. నిత్య పూజలతో పాటు సందర్భానుసారంగా వేడుకలు నిర్వహిస్తుంటారు. మరోవైపు ఆదాయం పెరుగుతోంది. అయినా సరైన వసతుల కల్పనలో నిర్వాహకులు విఫలం కావడంతో భక్తులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇది సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని కేతకిలోని సంగమేశ్వర స్వామి ఆలయం పరిస్థితి. జహీరాబాద్‌కు 17 కి.మీ. దూరంలో ఉన్న ఝరాసంగంలో వెలిసిన శ్రీ కేతకి సంగమేశ్వరస్వామి ఆలయంలో శాశ్వత సౌకర్యాల కల్పనకు మూడేళ్ల కిందట బృహత్ ప్రణాళిక రూపొందించారు. రూ.13 కోట్లతో పనులు చేపట్టేందుకు ప్రతిపాదించారు. అవి ఇంతవరకు మంజూరు కాకపోవడంతో అభివృద్ధికి అడుగులు పడకపోవడం గమనార్హం. దీనికితోడు ఈ సారి శివరాత్రి జాతరకు నామమాత్ర ఏర్పాట్లతోనే సర్దుబాటు చేస్తున్నారు. దక్షిణ కాశీగా పిలుచుకునే ఈ క్షేత్రానికి ప్రతి ఆది, సోమవారాలతో పాటు అమావాస్య, దసరా, ఇతర పర్వదినాల సమయాల్లో భక్తులు భారీగా తరలివస్తుంటారు. ఏటా మహాశివరాత్రి సందర్భంగా వారం రోజుల పాటు బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ. హుండీ కానుకలు, ఆర్జిత పూజలు, వివిధ రూపాల్లో ఆదాయం సమకూరుతోంది. ఏడాదికి సుమారు రూ.2.50 కోట్లకు పైగా ఆదాయం వస్తోంది. ఇంత ఆదాయం వస్తున్నా సౌకర్యాలు మాత్రం కరవయ్యాయి. దీనిపై అధికారులు దృష్టిసారించకపోవడంతో ఇక్కడికొచ్చే భక్తులు నానాపాట్లు పడుతున్నారు. ఇరుకు ప్రదేశంలో భక్తులు అవస్థలు పడుతున్నారు. సరిపడా సత్రాలు లేకపోవడంతో బస చేసేందుకు ఇబ్బందులు తప్పడం లేదు. తాగునీరు సరిగా అందని పరిస్థితి. శౌచాలయాలు కరవయ్యాయి. వాహనాలు నిలిపేందుకు సరైన స్థలం లేదు. గుండంలో స్నానాలు ఆచరించే మహిళలు దుస్తులు మార్చుకునేందుకు తగిన ఏర్పాట్లు లేకపోవడం గమనార్హం. ఆలయానికి ఆనుకుని ఉన్న పెద్ద వాగు వద్ద పారిశుద్ధ్యం పూర్తిగా లోపించింది. చుట్టూ చెత్తాచెదారం కనిపిస్తోంది. దర్శనానికి వెళ్లేందుకు క్యూలైన్లు సైతం సరిగా లేవు. ఈ నెల 18న మహాశివరాత్రి జాతర మొదలై 5 రోజుల పాటు కొనసాగుతాయి. ఈ నేపథ్యంలో ఏర్పాట్లపై రెండు రోజుల క్రితం పాలనాధికారి డాక్టర్ శరత్, ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు సమక్షంలో సమీక్ష నిర్వహించారు. వేడుకలు సమీపిస్తుండటంతో ఇకనైనా యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది.

## మహిళా సంఘాల ఆధ్వర్యంలో...

# జనరిక్ దుకాణాల ఏర్పాటు

మిర్యాలగూడ,:నిరుపేద, మధ్య తరగతి వర్గాల ప్రజలకు తక్కువ ధరలకే లభించే జనరిక్ మందుల దుకాణాలను మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. మహిళా సంఘాలకు అవకాశం కల్పించాలని నిర్ణయించింది. మహిళల ఉపాధి కల్పనకు స్త్రీనిధి ద్వారా పలు పథకాలు రూపొందిస్తున్న ప్రభుత్వం.. జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా రుణాలు అందించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఒక్కొక్కరికి రూ.3 లక్షల రుణం అందించి వారు జనరిక్ మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా చూడనున్నారు. రుణాలు మంజూరు చేసేందుకు స్త్రీనిధి నిబంధనలను సడలించారు. స్వయం సహాయ సంఘాల మహిళలకే కాకుండా వారి కుటుంబ సభ్యులు, బంధువులు మందుల దుకాణాల ఏర్పాటుకు వీలు కల్పించారు. దేశంలో జనరిక్ మందులకు ప్రస్తుతం ఆదరణ పెరుగుతుండగా.. తక్కువ ధరలకు లభించే ఈ మందులు కొనుగోలుకు ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. ఓ వైపు మహిళలకు ఉపాధి కల్పించటంతో పాటుగా మందులను ప్రజలకు అందుబాటులో ఉంచేలా విస్తృతంగా ప్రచారం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు మెప్మా, స్త్రీనిధి అధికారులు పట్టణాల్లో అర్హులను గుర్తించే పనిలో నిమగ్నమయ్యారు. మహిళా సంఘాల సభ్యులకు మొదటి ప్రాధాన్యం. ఒకవేళ అర్హులు లేకపోతే వారి కుటుంబ సభ్యులు, బంధువుల, స్నేహితులతో దుకాణాలు ఏర్పాటు చేసుకునేందుకు సభ్యులకు రుణాలు అందిస్తారు. డీఫార్మసీ, బీఫార్మసీ, ఎంఫార్మసీ ధ్రువీకరణ పత్రం కలిగి



ఉన్నవారికి అవకాశం కల్పిస్తారు. దుకాణం ఏర్పాటు చేసుకునే వారు కనీసం 120 గజాల స్థలాన్ని చూపించాలి. ఇప్పటికే అల్లోపతి మందుల దుకాణం ఉంటే అదనంగా జనరిక్ మందుల దుకాణం ఏర్పాటుకు రుణం పొందొచ్చు. అర్హత, ఆసక్తి ఉన్న వారందరికీ రుణాలు అందజేస్తారు. ఇప్పటి వరకు స్త్రీనిధి రుణాలు తీసుకుని సక్రమంగా చెల్లింపులు జరిపిన వారు, ఎలాంటి ఆరోపణలు లేని వారు జనరిక్ దుకాణాలు ఏర్పాటు చేసేలా ప్రోత్సహించనున్నారు. స్త్రీనిధి ద్వారా అర్హులైన వారికి జనరిక్ దుకాణాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. రుణాలు సక్రమంగా చెల్లింపులు జరిపి, నిర్ణీత పొదుపులు కలిగి సరైన విద్యార్హతలు ఉన్నవారిని గుర్తించి మందుల దుకాణాలకు అవకాశం కల్పిస్తాం. మహిళలు ఉపాధి పొందేందుకు మంచి అవకాశం.

# నీటి ఎద్దడిపై దృష్టి పెట్టని అధికారులు

మహబూబ్‌నగర్: పాలమూరు జిల్లాల్లో మంచినీటి ఎద్దడి ఏర్పడకుండా వేసవి ముందస్తు జాగ్రత్తలపై అధికారులు దృష్టి సారించడం లేదు. మిషన్ భగీరథ ద్వారా నీటి సరఫరా ఉండటంతో.. ప్రత్యేక ప్రణాళికలను రూపొందించడం లేదు. ఏటా వేసవి ప్రారంభం నుంచే చాలాచోట్ల మంచినీటి ఎద్దడి నెలకొం టోంది. ఈసారి జలాశయాల్లో నీరు తగ్గితే తాగునీటికి కటకటే. వేసవిలో సమస్య ఉత్పన్నమైతే అవలంబించే కార్యాచరణపై ‘ప్రత్యేక వేసవి ప్రణాళికలు’ రూపొందించాలి. ఉమ్మడి జిల్లాలో మొత్తం ఎన్ని బోర్లు ఉన్నాయి? చేతిపంపుల వివరాలు? బావుల లభ్యత? అందుబాటులో ఉన్న ట్యాంకర్లు? వంటి సమాచారం సేకరించి పెట్టుకోవాలి. మరమ్మతులు చేయాల్సి ఉంటుంది. మిషన్ భగీరథ నీళ్లు ఉన్నందున అధికారులు ఈ ఏడాది ప్రత్యేక ప్రణాళిక అంటూ ఏమీ లేదంటున్నారు. వేసవిలో మంచినీటి ఎద్దడి ఏర్పడితే పట్టణాలు, గ్రామాలు తేడా లేకుండా ప్రజలు అవస్థలు పడే అవకాశం ఉంటుంది. నారాయణపేట జిల్లాలోని పలు మండలాలకు సత్యసాయి పథకం ద్వారా తాగునీటిని అందించేవారు. మిషన్ భగీరథ వచ్చిన తర్వాత మల్లేపల్లి, తిప్రాస్‌పల్లి, సింగారం, బసిరెడ్డిపల్లి, సింగారంలోని పంపులు మూలకు పడ్డాయి. కొన్నిచోట్ల మోటార్లను పూర్తిగా తీసేశారు. నీటి ఎద్దడి ఏర్పడితే అప్పటికప్పుడు మరమ్మతులు చేయాలంటే కష్టమే. మహబూబ్‌నగర్ జిల్లాలోనూ గ్రామాలు, పట్టణాల్లో బోర్లు, చేతిపంపులు పని చేయడం లేదు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట, కొల్లాపూర్ అటవీ ప్రాంతాల్లో నీటి సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ఇప్పటికీ ఈ ప్రాంతాల్లో తాగునీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు లేవు.

## అప్రకటిత విద్యుత్తు కోత..

# అన్నదాతల ఆందోళన బాట

కనగల్ :బోర్లు, బావుల్లో సమృద్ధిగా నీళ్లున్నా.. గంటల కొద్ది విద్యుత్తు కోతల వల్ల నీరందక పంటలు ఎండిపోతున్నాయి. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకొన్నా.. క్షేత్రస్థాయిలో పది గంటలు కూడా విద్యుత్తు సరఫరా కావట్లేదు. కనగల్ మండల వ్యాప్తంగా పగటిపూట గంటన్నర మాత్రమే విద్యుత్తు సరఫరా కావడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.కనగల్ మండలంలో 132కేవీ ఉప కేంద్రం ఒకటి, 33కేవీ విద్యుత్తు ఉపకేంద్రాలు ఏడు ఉన్నాయి. మండలంలో ఈ యాసంగిలో 31వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. అందులో ఏఎమ్మార్పీ నీటితో చాలా వరకు సాగవు తుంది. కాల్వల వెంబడి భూములు ఉన్న రైతులు విద్యుత్తు మోటార్లు బిగించుకుని పైపుల ద్వారా పంట లకు నీటిని మళ్లిస్తున్నారు. కాల్వల చివరి భూములకు, ఎగువ ప్రాంతాల్లోని రైతులు బోరు మోటార్లపై ఆధారపడి సాగు చేస్తున్నారు. ఏడాది కాలంగా ఉదయం పూట 12గంటలు త్రీఫేజ్ విద్యుత్తు సరఫరా చేసిన అధికారులు గత పదిహేను రోజులుగా పగలు రాత్రి కలిపి కేవలం 10 గంటల పాటు కూడా సరఫరా చేయడం లేదు. మండల వ్యాప్తంగా గురువారం పగటిపూట కేవలం గంటన్నర మాత్రమే విద్యుత్తు సరఫరా చేశారు. కరెంట్ వచ్చిందని రైతులు మోటార్ వేయగానే.. మొదటి మడిలో సగం నీరు చేరడంతో ఇంతలో మళ్లీ సరఫరా నిల్చిపోతోంది. మళ్లీ కరెంటు ఎప్పుడు వస్తుందో తెలియని పరిస్థితి. అప్రకటిత కోతల కారణంగా నీళ్లు పారిన మడే మళ్లీ పారడంతో నీళ్లు కిందికి దిగక పొలాలు నెర్రెలు బారుతున్నాయి. మంచినీళ్లబావి, చర్లగౌరారం, దర్వేశిపురం, చిన్నమాదారం, చెట్లచెన్నారం, తదితర గ్రామాల్లో నీళ్లు లేక వరి పొలాలు నెర్రలు బాచాయి. మరో రెండు మూడు రోజుల పాటు నీళ్లు అందించకపోతే పొలాలు పూర్తిగా ఎండిపోయే పరిస్థితి ఏర్పడింది.



బత్తాయి, నిమ్మ, చెరుకు, కూరగాయల సాగుకు కూడా నీరందడంలేదు. దీంతో కాత దశలో ఉన్న పంటలు పూత పిందే రాలిపోతుంది. చెట్లు వడబడుతున్నాయి. విద్యుతు సరఫరా సమయపాలన లేకపోవడంతో రైతులకు కోత వేళలు తెలియడంలేదు. విద్యుత్తు ఉపకేంద్రాల వరకు త్రీఫేజ్‌ను సరఫరా అవుతున్నా.. కేవలం గృహ అవసరాలకు మాత్రమే ఇస్తున్నారు. విద్యుత్తు సరఫరా లేకపోవడంతో గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు తప్పడంలేదు. అప్రకటిత విద్యుత్తు కోతలను నిరసిస్తూ రైతులు, రైతుసంఘాల ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధం అవుతున్నారు. నేను కౌలుకు తీసుకున్న భూమిలో రెండు ఎకరాల్లో వరి, మరో రెండు ఎకరాల నిమ్మ సాగు చేశా. ప్రస్తుతం వరి పొట్ట దశలో ఉంది. నీరు చాలా అవసరం ఉంది. నీరందకపోవడంతో పొట్ట దశలోనే నెర్రలు బారింది. దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపనుంది. ఉదయం నుంచి సాయంత్రం వరకు బావి వద్ద ఉన్నా.. కనీసం పది చెట్లకు కూడా నీళ్లు పెట్టలేకపోతున్నా. రేయింబవళ్లు బావివద్దనే ఉండాల్సి వస్తుంది.

# అభివృద్ధి పనులు చేస్తే.. అప్పు మిగిలె!

కొత్తకోట:ఎంతో ఆశతో పాలనా పగ్గాలు చేపట్టిన గ్రామ ప్రథమ పౌరులు నిధులు లేక అష్టకష్టాలు పడుతున్నారు. నాలుగేళ్లుగా గ్రామ పంచాయతీలను ఎలాగో లాక్కొచ్చిన వీరు ప్రస్తుతం అప్పుల పాలై నిధుల కోసం ఎదురుచూస్తున్నారు. పాలనా సౌలభ్యం కోసం ఏర్పాటుచేసిన చిన్న పంచాయతీలు నిధులు లేక ఆర్థిక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయి. సుమారు 500 జనాభా ఉన్న అనుబంధ గ్రామాలను పంచాయతీలుగా మార్చిన ప్రభుత్వం వాటికి చాలినన్ని నిధులు అందించకపోవడంతో సర్పంచులు అయోమయంలో పడిపోయారు. నిధులు రాకపోతాయా అన్న ధీమాతో అప్పులు చేసి, పలు పనులు చేయించిన సర్పంచులకు నిరాశే ఎదురైంది. వాటిలో 79 కొత్తవి. కాగా 500 లోపు జనాభా ఉన్న గ్రామాలు 40కి పైగానే ఉన్నాయి. వీటికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 2011 జనాభా ప్రాతిపదికన నిధులు అందజేయాల్సి ఉంది. వీటితో రహదారులు, మురుగుకాల్వల నిర్మాణం సాధ్యం కావడం లేదు. 14వ ఆర్థిక సంఘ నిధులు వినియోగించి కొనుగోలుచేసిన ట్రాక్టర్లు పారిశుద్ధ్య విభాగంలో సేవలు అందిస్తున్నా.. వాటిని మూలన పెట్టాల్సిన పరిస్థితి నెలకొందని ఓ సర్పంచి ఆవేదన వ్యక్తం చేశారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**